
నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
మంగళవారం 23, జులై 2024 16 పేజీలు



# జిల్లా అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

## జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

ప్రభాతవార్త ప్రతినిధి,నల్గొండ :విధులలో సమయపాలన పాటించాలని, పనిలో నాణ్యత ఉండాలని, రెగ్యులర్ పనులతో పాటు ప్రభుత్వ ప్రాధామ్య పథకాల అమలులో జాప్యం చేయవద్దని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు.



2లో...


# ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం

మఠంపల్లి జూలై 22 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మినరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు...



16లో...




















## జిల్లా అధికారులు ప్రజలకు జవాబుదారీగా ఉండాలి

### జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ జూలై 22:**

విధులలో సమయపాలన పాటించాలని, పనిలో నాణ్యత ఉండాలని, రెగ్యులర్ పనులతో పాటు ప్రభుత్వ ప్రాధామ్య పథకాల అమలులో జాప్యం చేయవద్దని జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి అన్నారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆయన జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు. ముందుగా ఆయన జిల్లా అధికారులతో మాట్లాడుతూ.. జిల్లా అధికారులు కిందిస్థాయి సిబ్బందికి ఆదర్శంగా ఉండాలని, ప్రతి అధికారి బాధ్యతతో పనిచేయాలని అన్నారు. కాగా ఈ సోమవారం సైతం ప్రజావాణి కార్యక్రమానికి ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

సోమవారం 96 ఫిర్యాదులను ప్రజలు సమర్పించారు. ఇందులో రెవెన్యూకు సంబంధించి 53 రాగా తక్కిన 43 వివిధ అంశాలకు సంబంధించి ఉన్నాయి. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ జె.శ్రీసివాస్, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా రెవెన్యూ అధికారి డి.రాజ్యలక్ష్మి, జిల్లా అధికారులు ప్రజల వద్ద నుండి ఫిర్యాదులను స్వీకరించారు.





## ఇంగ్లీష్ టీచర్‌ను ఏర్పాటు చేయాలి

### కలెక్టరేట్‌లో వినతిపత్రం



**భువనగిరి రూరల్,ప్రభాతవార్త:**

భువనగిరి మండలం ముత్తిరెడ్డి గూడెంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హైస్కూల్ విద్యార్థులకు ఆంగ్లమును బోధించే ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీల్లో గ్రామానికి ఇంగ్లీషన టీచర్ వచ్చిన మరుసటి రోజే అనారోగ్య కారణంగా దీర్ఘ కాలిక సెలవుపై వెళ్ళినట్లు, ప్రత్నామ్నాయంగా మరో ఆంగ్ల టీచర్‌ను ఇప్పటివరకు ఏర్పాటు చేయలేదని వారు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకుని జిల్లా విద్యాశాఖాధికారికి, పాఠశాలలో ఆంగ్ల టీచర్‌ను ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు నీల పెద్ది రాజు, కొమ్ము ప్రకాష్, ఏ.కనకయ్య, జి.నర్సింహ్మా, డి.సిద్దిరాములు, వెంకన్న, ఏ.కనకయ్య, జి.నర్సింహ్మా, డి.సిద్ధిరాములు, బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ గ్రీవెన్స్‌డేలో పలు ఫిర్యాదులను పరిశీలించిన జిల్లా ఎస్పీ



**ప్రభాతవార్త ప్రతినిధి నల్గొండ జూలై 22:** ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డేలో భాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 70 మంది అర్జీదారులతో జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్‌లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. ఫిర్యాదుదారనికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్‌లైన్‌లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

## ఇబ్బందులు కలగకుండా చూడాలి

### రుణమాఫీ ప్రక్రియను పరిశీలించిన కలెక్టర్



**ప్రభాతవార్త సూర్యాపేట:**

సూర్యాపేట పట్టణంలోని నాగార్జున గ్రామీణ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎడిబి బ్యాంకులో జరుగుతున్న రుణమాఫీ ప్రక్రియను కలెక్టర్ సోమవారం ఆకస్మికంగా పరిశీలించారు. బ్యాంకులో రైతు ఖాతాలో జమవుతున్న రైతు రుణమాఫీ ప్రక్రియను కలెక్టర్ పరిశీలించారు. రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా బ్యాంకు సిబ్బంది చూడాలని తెలిపారు. అనంతరం ఎస్బిఐ ఎడిబి బ్యాంకును కలెక్టర్ పరిశీలించారు. బ్యాంకర్లు రైతులకు రుణమాఫీ ఆధార్ అనుసంధానం చేసిన ఖాతాలో జమైనది వివరంగా తెలపాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ వెంట లీడు బ్యాంకు మేనేజర్ చింతల బాబుజి, జిల్లా వ్యవసాయ అధికారి శ్రీధర్ రెడ్డి, వ్యవసాయ అధికారి దినకర్, బ్యాంకు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఉపాధ్యాయులు బాధ్యతాయుతంగా పనిచేయాలి

### కంచనపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే, కలెక్టర్

**అడ్డగూడూరు ప్రభాతవార్త:**

ఉపాధ్యాయులు విద్యార్థుల చదువుల పట్ల బాధ్యతాయుతంగా పనిచేయాలని ఎమ్మెల్యే మందుల సామేలు అన్నారు. మండల పరిధిలోని కంచనపల్లి కస్తూర్బా గాంధీ పాఠశాలను సోమవారం జిల్లా కలెక్టర్ హనుమంతు జెండగేతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భోజనం వసతుల విషయంపై విద్యార్థినులను అడిగి తెలుసుకున్నారు. బోధన సిబ్బంది, టాయిలెట్స్ సరిపడలేక ఇబ్బందులు పడుతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. పాఠశాలకు కావలసిన మౌలిక వసతులను కలెక్టర్ నిధులతో చేయిస్తానని జిల్లా విద్యాశాఖ అధికారులు అంచనాలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం మానాయికుంట, గురజాల మూసివాగులో చెక్ డ్యాం నిర్మాణ ప్రతిపాదనను కొరకు స్థల పరిశీలన చేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల నిరజన్ రెడ్డి, డీఈవో ప్రశాంత్ రెడ్డి, ఎమ్మార్వో శేషగిరి, ఎంపీడీవో శంకరయ్య, నీటిపారుదల డీఈ సత్యనారాయణ, ఏఈలు చంద్రశేఖర్, అమర్, పాఠశాల ఎస్ఓటి సరిత, కాంగ్రెస్ మండల అధ్యక్షులు లింగయ్య యాదవ్, నాయకులు ఇటికల చిరంజీవి, నిమ్మనగోటి జోజి, చెరుకు వెంకన్న, బాలెంల విద్యాసాగర్, బాలెంల సైదులు, దేశబోయిన వీరయ్య, మేడబోయిన శీను కస్తూర్బా గాంధీ బోధన సంబంధిత సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# సైబర్ నేరగాళ్ల వలలో పడకండి



### ఎస్సై రాఘవేందర్‌గౌడ్

**ప్రభాతవార్త, బొమ్మలరామారం :**

సైబర్ నేరగాళ్ళ వలలో పడవద్దని స్థానిక ఎస్సై రాఘవేందర్‌గౌడ్ అన్నారు. సోమవారం మండలంలోని సోలిపేట గ్రామ శివారులో ఉన్న ఇమాన్యుల్ బిజినెస్ కాలేజీలో సైబర్ నేరాలు, గంజాయి డ్రగ్స్‌పై అవగాహన సదస్సు నిర్వహించి అనంతరం మాట్లాడుతూ .. యువత త్వరగా గంజాయికి, డ్రగ్స్‌కు అలవాటు పడి వారి జీవితాన్ని నాశనం చేసుకుంటున్నారని ఆయన అన్నారు. డ్రగ్స్, గంజాయి వాడితే వారి కుటుంబం చెల్లాచెదు అవుతుందని, ఏ పనిచేయకుండా ఆరోగ్యాన్ని కోల్పోతారని, ఆ మత్తులో నేరాలు చేస్తారని ఆయన అన్నారు. కుటుంబం బాగు కోసం వారు కష్టపడి పిల్లల్ని చదివించడానికి ఎంతో కాలాన్ని పోగొట్టుకుని పిల్లల భవిష్యత్తు కోసం రూపాయి కూడా పెట్టి చదివిస్తే విద్యార్థులు డ్రగ్స్ వినియోగించుకుని గంజాయి అలవాటు చేసుకుని తమ జీవితాలను నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సైబర్ నేరగాళ్లు బ్యాంకుల నుంచి ఫోన్ చేస్తున్నామని చెప్పి డబ్బులు ఖాతాలో నుంచి కొట్టేస్తున్నారని అపరిచితులు ఫోన్ చేస్తే ఫోన్‌లో ఓటీపీ చెప్పవద్దని ఆయన అన్నారు. గంజాయి, డ్రగ్స్ వినియోగించిన, విక్రయించిన చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజీ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

## వాహనాల తనిఖీలో పీడీఎస్ బియ్యం పట్టివేత

**తిరుమలగిరి ప్రభాతవార్త:**

తిరుమలగిరి మండల కేంద్రంలోని వశిష్ఠ స్కూల్ వద్ద తిరుమలగిరి ఎస్ఐ సత్యనారాయణ వారి సిబ్బందితో సోమవారం సాయంత్రం నాలుగున్నర గంటల సమయంలో వాహనాలు తనిఖీ చేస్తుండగా ఒక వాహనమును పోలీస్ వారిని చూసి అక్కడ ఆపేసి ఇద్దరు వాహనం దిగి పారిపోగా ఇట్టి టాటా ఏసీ వాహనంని పరిశీలించి తనిఖీ చేయగా టాటా ఏసీ వాహనంలో ఒక్కొక్క బస్తాలో 50 కేజీల చొప్పున 48 పిడిఎస్ బియ్యం బస్తాలు కలవు మొత్తం 24 క్వింటాల బియ్యం ఇట్టి టాటా ఏసీ వాహనాన్ని స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేయడమైందని ఎస్ఐ సత్యనారాయణ గౌడ్ తెలిపారు.



## ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో వ్యక్తికి జైలు శిక్ష

**తిరుమలగిరి ప్రభాతవార్త:**

ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో సోమవారం సెషన్ కోర్టు జడ్జి రోజా రమణి క్రైమ్ నెంబర్ 21/2018 యు/ఎస్ 448, 323, 504, 506 ఐపీసీ, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులో నేరస్తుడగు కొండ మధు తండ్రి బిక్షపతి విలేజ్ తిరుమలగిరికి ఆరు నెలలు జైలు శిక్ష, రూ.3వేల జరిమానా విధిస్తూ శిక్ష ఖరారు చేశారు. ఈ కేసులో పిపి దరర్శనం నరసింహ, ఇన్విస్టిగేషన్ అధికారి ఎం.నాగేశ్వరరావు, అడిషనల్ ఎస్పీ, డిఎస్పి జి.రవి, నాగారం సిఐ రఘువీర్ రెడ్డి, తిరుమలగిరి ఎస్ఐ సత్యనారాయణ గౌడ్, కోర్టు లైజన్ ఆఫీసర్ పి.సైదులు, కోర్టు డ్యూటీ ఆఫీసర్, హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ భాస్కర్‌ను జిల్లా ఎస్పీ అభినందించారు.

# స్పేస్ ఆన్ వీల్స్ ఎగ్జిబిషన్‌ను సందర్శించిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి



**చౌటుప్పల్, జూలై 22 ప్రభాతవార్త**

చౌటుప్పల్‌లోని బాలికల గురుకుల పాఠశాల ముందు ఏర్పాటు చేసిన అంతరిక్షంపై అంతరిక్ష ప్రయోగాలు, అంతరిక్ష వాహక నౌకలపై అవగాహన కల్పించే విధంగా బస్సులో ఏర్పాటు చేసిన ఎగ్జిబిషన్‌ను సోమవారం ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సందర్శించి పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థినీ విద్యార్థులకు అంతరిక్షం, అంతరిక్ష ప్రయోగాలపై అవగాహన కల్పించడానికి, అంతరక్షి రంగంలో ఉద్యోగ అవకాశాలను అందిపుచ్చుకునే విధంగా స్పేస్ ఆన్ వీల్స్ ఎగ్జిబిషన్ బస్సులను దేశ వ్యాప్తంగా ఏర్పాటు చేసినట్లు నిర్వాహకు ఎమ్మెల్యేకు వివరించారు. విద్యార్థులు సులభతరంగా అర్థం చేసుకునేలా ఎగ్జిబిషన్‌ను ఏర్పాటు చేయడం పట్ల నిర్వాహకులను ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, పాఠశాల ప్రిన్సిపల్ సరోజమ్మ, మాజీ ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, కొయ్యడ సైదులుగౌడ్, బండమీది మల్లేశం, పోలోజు శ్రీధర్‌బాబు, ఉబ్బు వరమ్మ వెంకటయ్య, అంతటి విజయలక్ష్మి బాలరాజు, బొడిగె అరుణ బాలక్రిష్ణగౌడ్, తాడూరి పరమేష్, సందగళ్ల విజయ సతీష్‌గౌడ్, కాంశెట్టి శైజల భాస్కర్‌గుప్తా, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, ఎస్‌ంఎసి చైర్మన్ చింతల సాయిలు, బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అద్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహాగౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండు మల్లయ్యగౌడ్, పబ్బు రాజుగౌడ్, బొబ్బిళ్ల మురళి, తిరుపతి రవీందర్, జానీబాబు, ఆవుల ఏసు, బొంగు జంగయ్యగౌడ్, ఎండి.హన్నుబాయి, వహిద్, జాల మల్లేశం, ఊడుగు రమేష్‌గౌడ్ తదితరులున్నారు.

## దివీస్‌కు తరలించే నీటిని తరలించే పైపులైన్ అనుమతులను రద్దు చేయాలి

**చౌటుప్పల్, జూలై 22 ప్రభాతవార్త**



చౌటుప్పల్ మండలంలోని దివీస్ ల్యాబోరేటరీస్ యాజమాన్యం పరిశ్రమకు పైపులైన్ నీటి తరలింపు అనుమతులను రద్దు చేసి సమీప ఆరెగూడెం తదితర గ్రామాల ప్రయోజనాలను కాపాడాలని కోరుతూ ఆ గ్రామ మాజీ సర్పంచు జాల మల్లేశం యాదవ్, గౌడ సంఘం అధ్యక్షులు బద్దం నరేష్‌లు సోమవారం జిల్లా అదనపు కలెక్టర్‌కు విన్నవించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పరిశ్రమ కింది భాగంలో ఉన్న ఆరెగూడెం పూర్తిగా దివీస్ కాలుష్యం కోరల్లో ఇరుక్కపోయిందన్నారు. దివీస్‌కు పైపులైన్ ద్వారా నీటి సరఫరా కోసం అనుమతులు ఇచ్చారని, దాన్ని అదునుగా చేసుకుని మూసీలోకి తిరిగి పరిశ్రమ కాలుష్యంను తరలించేందుకు కుట్ర జరుగుతుందని, ఈ విషయాన్ని పునరాలోచన చేసి పైపులైన్ నిర్మాణ అనుమతులను రద్దు చేయాలని డిమాండ్ చేశారు.

## బిసి డిక్లరేషన్ అమలు కోసం ధర్నా

**సంస్థాన్‌నారాయణపురం, జూలై 22 ప్రభాతవార్త**



బిసి డిక్లరేసన్ అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఓబిసి మోర్చా పిలుపు మేరకు మండల అధ్యక్షులు సుర్వి వెంకటేశంగౌడ్ ఆధ్వర్యంలో సోమవారం తహశీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఓబిసి మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు మాట్లాడుతూ గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు బిసి డిక్లరేషన్‌ను అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా ప్రధాన కార్యదర్శులు గంజి సునిల్, చిలివేరు జంగయ్య, ఓబిసి మోర్చా ఉపాధ్యక్షులు చాడ అంజయ్య, నేర్లకంటి నాగరాజు, పర్సనబోయిన బుగ్గరామలు, వీరమల్ల వెంకటేశం, వంగరి రఘు, వీరమల్ల జంగయ్య, గూడూరు ఇంద్రసేనారెడ్డి, బండమీది కిరణ్, కుకుడాల మహేందర్‌రెడ్డి, గిరిబాబు, మంజునాధరెడ్డి, శ్రావణ్, వెంకటేశం, సాయి, గురునాధ్, మురళి, చరణ్, నర్సింహా తదితరులున్నారు.

## గంజాయి కేసులో ఆరుగురి అరెస్ట్

**- 360 గ్రాముల గంజాయి, 5 సెల్‌ఫోన్స్ స్వాధీనం**



**హుజూర్‌నగర్‌టౌన్ జూలై 22 ప్రభాతవార్త** హుజూర్‌నగర్ పట్టణంలో గంజాయి కేసులో ముద్దాయిగా ఉండి తప్పించుకుని తిరుగుతున్న సయ్యద్ రహమత్ బాబా అలియాస్ సోహెల్‌తోపాటు మరో 5 గురినిఅరెస్ట్ చేసినట్లు హుజూర్‌నగర్ సిఐ జి.చరమందరాజు అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ సిఐ కార్యాలయంలో నిందితులను ప్రవేశపెట్టి పత్రికా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈనెల 9న గంజాయి కేసులో కొంత మందిని అరెస్ట్ చేయగా రహమత్ బాబా అలియాస్ సోహెల్ పరారీలో ఉండగా నిఘా వేసిఈరోజు లింగగిరి గ్రామ శివారులో నిందితుడు ఉన్నట్లు తెలియడంతో పోలీస్ సిబ్బంది దాడి చేయగా నిందితుడితోపాటు హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన షేక్ జహీర్, కాసా జయంత్‌లు, అలాగే చెన్నాయిపాలెంకు చెందిన బాణోతు వెంకటేష్, వర్దాపురంకు చెందిన చింతారెడ్డి సాయికుమార్, లక్కవరంకు చెందిన జడ లింగ స్వామిలు ఉన్నారని సదరు యువకులు గంజాయి కొనుగోలు చేసేందుకు వచ్చారని తెలిపి నిందితులందరినీ అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 360 గ్రాముల గంజాయి, 5 సెల్‌ఫోన్లను స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. అలాగే నేరేడుచర్లలో కేతావత్ నాగేంద్రబాబుతోపాటు మరో బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తిని పట్టుకొని రిమాండ్ చేసినట్లు సిఐ తెలిపారు. ఈ సమావేశంలో ఎస్ఐ జి.ముత్తయ్య, ఏఎస్ఐ రమేష్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పద్మశాలి చేనేత కార్మికులను ఆదుకోవాలని ఎమ్మెల్యేకు వినతి

**సంస్థాన్‌నారాయణపురం, జూలై 22 ప్రభాతవార్త**

పద్మశాలి, చేనేత కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమవారం నారాయణపురంకు వచ్చిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి చేనేత ప్రతినిధులు విన్నవించారు. చేనేత కార్మికులు తయారు చేసిన చీరలు అమ్ముడు పోవడం లేదని, చేనేత ఆకర్మికులకు రావాల్సిన పథకాలు త్రిపుడు స్కీం, చేనేత మిత్ర చేనేత బీమా కార్మికుల ఆర్థిక ఇబ్బందుల గురించి ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డికి విన్నవించారు. ఈ కార్యక్రమంలో చేనేత కార్మిక సంఘం అధ్యక్షులు చెరుపల్లి లక్ష్మయ్య, విడం సాయి, కిషోర్, సింగం కృష్ణ, గుర్రం సత్య నారాయణ, గంజి అంజయ్య, దోర్నాల కృష్ణ బాబు, సింగం భాస్కర్,సంగిశెట్టినరేష్,సంఘం ఇంచార్జీ సత్యనారాయణ తదితరులున్నారు.



## నేరాలు-దారుణాలు

## మేళ్లచెరువులో 40 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టివేత

**సీజ్ చేసిన ఆర్డీవో శ్రీనివాసులు**





**మేళ్లచెరువు జూలై 22 ప్రభాతవార్త** మండలకేంద్రమైన మేళ్లచెరువులో సోమవారం గజ్జల కొండారెడ్డి పశువుల కొట్టంలో అక్రమంగా నిల్వ ఉన్న (80 టిక్కిలు) 40 క్వింటాళ్ల రేషన్ బియ్యంను ఆర్డీవోశ్రీనివాసులు స్వయంగా పరిశీలించి స్టాక్‌ను సీజ్ చేశారు. ఈ సందర్బంగా ఆర్డీవో మాట్లాడుతూ తమకు అందిన పక్కా సమాచారం మేరకు ఇక్కడకు వచ్చి రేషన్ బియ్యం అక్రమ నిల్వను పరిశీలించి స్టాక్ సీజ్ చేసి కేసు నమోదు చేశామని, ఇట్టి బియ్యం స్టాక్‌ను హుజూర్‌నగర్ సివిల్ సప్లయ్ గోదాంకు తరలిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జ్యోతి, సివిల్ సప్లయ్ డిటి రాజశేఖర్, మండల రెవిన్యూ ఇన్‌స్పెక్టర్ గార్లపాటి వాసుదేవరావుతోపాటు రెవిన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐదు క్వింటాళ్ల బియ్యం పట్టివేత

**-మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ నరేష్‌కుమార్**



**మిర్యాలగూడ, జూలై 22 ప్రభాతవార్త** మిర్యాలగూడ మండలం అలగడప గ్రామంలో సోమవారం మిర్యాలగూడ రూరల్ పోలీసులు ఐదు క్వింటాళ్ల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. మిర్యాలగూడ గ్రామీణ ఎస్ఐ నరేష్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం..మండల పరిధిలోని అలగడప గ్రామానికి చెందిన జిల్లా అన్నమ్మ ఇంట్లో పిడిఎస్ బియ్యం ఉన్నాయని డయల్ 100కు ఫిర్యాదు వచ్చిందని పెట్రోలింగ్ సిబ్బంది వెళ్లి తనిఖీ చేయగా 10 బస్తాల్లో రేషన్ బియ్యం ఉన్నట్లు గుర్తించారన్నారు. రేషన్‌షాపులకు సప్లయ్ చేసే పిడిఎస్ బియ్యం సుమారు 5 క్వింటాళ్లు స్వాధీనం చేసుకొని 100కాల్ సిబ్బంది ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. అయన వెంట సిబ్బంది శ్రీనివాస్‌రెడ్డి, బంటు రమణలున్నారు.

## రైస్ మిల్లులో సిఎంఆర్ రైస్‌పై తనిఖీలు

**- ఆర్డీవో ఆధ్వర్యంలో తనిఖీలు**



**నేరేడుచర్ల జూలై 22 ప్రభాతవార్త** నేరేడుచర్ల మున్సిపాల్టీ పరిధిలోని తిరుమల రైస్ మిల్‌తోపాటు మండలంలోని ముకుందాపురం గ్రామం వద్ద గల సోమేశ్వర రైస్ మిల్‌ను సోమవారం హుజూర్‌నగర్ ఆర్డీవో వి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో రెవిన్యూ, పోలీస్, పౌరసరఫరాల అధికారులతో కలిసి తనిఖీలు నిర్వహించారు. గతంలో ప్రభుత్వం ఈ మిల్లులకు సిఎంఆర్ ధాన్యాన్ని కేటాయించింది. ప్రస్తుతం గతంలో కేటాయించిన ధాన్యం రైస్ మిల్‌లో ఉన్నాయా ..లేవా అనే దానిపై అధికారులు తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలలో ఈ రెండు రైస్ మిల్లుల్లో అధికారులు తనిఖీలు చేయగా ఆ రైస్ మిల్లుల్లో ప్రభుత్వం గతంలో కేటాయించి నిల్వ ఉంచిన ధాన్యం కంటే తక్కువగా ఉన్నట్లు అధికారులు గుర్తించినట్లు తెలిపారు. కానీ ఎంత వ్యత్యాసం ఉందనేది అధికారులు పూర్తిగా సమాచారం అందించడం లేదు. ఈ తనిఖీలలో హుజూర్‌నగర్ సిఐచరమందరాజుతోపాటు జిల్లా సివిల్ సప్లయ్ మేనేజర్ రాములు, నేరేడుచర్ల తహసిల్దార్ సైదులు, డిప్యూటి తహసిల్దార్లు కమలాకర్, నరేందర్, సివిల్ సప్లయ్ డిప్యూటి తహసిల్దార్ రాజశేఖర్, ఆర్ఐ నర్సయ్యలు పాల్గొన్నారు.

# కుంగిన కాలువ కట్ట -నిలిచిన రాకపోకలు



నడిగూడెం,జూలై22, ప్రభాతవార్త :
మండలంలోని రామాపురం గ్రామసమీపాన నాగార్జునసాగర్ ఎడమ కాలువ కట్ట బుంగ పడి కొంత మేరకు కృంగింది. 120వ మైలు వద్ద కాలువ కట్టపై బుంగ పడి కృంగింది. సాగర్ ఎడమ కాలువ నీరు కూడా విడుదల చేసారు. నీటి సామర్థ్యం కాలువలో అధికంగానే ఉంది. ఈ నేపథ్యంలో కాలువ కట్టపై రాకపోకలను నిలిపివేశారు. సోమవారం రెవెన్యూ, పోలీసు శాఖ, ఎమ్మెస్పీ అధికారులు కృంగిన కాలువ కట్టను బుంగ పడిన ప్రదేశాన్ని పరిశీలించారు. హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. రాకపోకలు జరగ కుండా ఏర్పాట్లు చేశారు. నిత్యం ఈ కాలువ కట్టపై సిరిపురం, చాకిరాల, రామాపురం, కృష్ణానగర్, తదితర గ్రామాలకు వాహనాలు ప్రయాణిస్తుంటాయి. కాలువ కట్టప్రమాదకరంగా ఉండడంతో వాహనచోదకులు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉంది. దీంతో ముందు జాగ్రత్తగా ప్రమాద హెచ్చరిక ఫ్లెక్సీలను ఏర్పాటు చేయడంతో పాటు వాహనాలు తిరగకుండా కంచె కూడా వేశారు. రైతులు, ప్రజలు జాగ్రత్త పడాలని పోలీసు శాఖ హెచ్చరించింది. బుంగ పడి కాలువ కట్ట కృంగి నెల రోజులు గడిచినా మరమ్మత్తులు జరిపించడంలో అధికారులు నిర్లక్ష్యం చేశారని, పలువురు రైతులు ఆరోపించారు. ముందుగానే మరమ్మత్తులు జరిపితే ఇబ్బందులు తలెత్తకుండా ఉండేవని అంటున్నారు. ప్రస్తుతం సాగర్ నీరు విడుదల చేయడంతో మరమ్మత్తులు జరపడం ఇబ్బందికరంగానే మారింది. అధికారులు మరమ్మత్తులు జరిపించేందుకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## మాదిగల మహా ధర్నాను జయప్రదం చేయండి

కోదాడ ప్రభాతవార్త:



ఎస్సీ వర్గీకరణ పట్ల కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరికి నిరసనగా ఆగస్టు 9న ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద జరిగే మహా ధర్నాకు మాదిగలు అధిక సంఖ్యలో తరలిరావాలని తెలంగాణ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చింతా బాబు మాదిగ పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని హరిజనవాడలో స్థానిక ఎమ్మార్పీఎస్ నాయకులతో కలిసి ఢిల్లీలో జరిగే ధర్నాకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించి మాట్లాడారు. ఏబిసిడి వర్గీకరణకు మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి 30 సంవత్సరాలుగా పోరాటాలు చేస్తున్నా ప్రభుత్వాలు వర్గీకరణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నాయని రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపన్న ఆధ్వర్యంలో ఢిల్లీలో ఆగస్టు 9న జరిగే ధర్నాకు మాదిగ, మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో తరలివచ్చి ధర్నాను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కోదాడ నియోజకవర్గ ఇన్చార్జ్ బాణాల అబ్రహం, పట్టణ అధ్యక్షులు ఏర్పుల చిన్ని, మండలా అధ్యక్షులు కందుకూరి నాగేశ్వరరావు, బోలె పోగు స్వామి, పిడమర్తి బాబురావు, బొల్లెపోగు కాశి, పాముల శ్రీను, అనిల్, కుదుముల రాము, బచ్చలకురి యాకోబ్, మనోజ్, కందుకూరి రమేష్, ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో 80 దరఖాస్తులు

ప్రభాతవార్త సూర్యాపేట:



ప్రజావాణిలో వచ్చే ప్రతి అర్జీని పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ బి.ఎస్.లతతో కలిసి పాల్గొని అర్జీదారుల నుండి దరఖాస్తులు స్వీకిరంచారు. ప్రజావాణిలో భూ సమస్యలపై 38 దరఖాస్తులు, డిఆర్‌డిఓ 12, డిఎంహెచ్ఓ 8, ఇతర శాఖలకు సంబంధించి 22, మొత్తం 80 దరఖాస్తులు అందాయని సంబంధిత శాఖలకు తదుపరి చర్యలకై పంపించటం జరిగిందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ అప్పారావు, డిఆర్‌డిఓ మధు సూదన్ రాజు, డిఈఓ అశోక్, డిడబ్ల్యూఓ వెంకటరమణ, సంక్షేమ అధికారులు శంకర్, లత, వివిధ శాఖల అధికారులు, ఆర్జిదారులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రభాతవార్త సూర్యాపేట:
ఆశ వర్కర్ల సమస్యలు పరిష్కరించాలని సూర్యాపేట జిల్లా కలెక్టర్ ఆఫీస్ ముందు సిఐటియు ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి శ్రామిక మహిళా జిల్లా కార్యదర్శి చెరుకు యాక లక్ష్మి మాట్లాడుతూ.. ఆశ వర్కర్లకు ఆరోగ్య భద్రత కల్పించాలని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఐదు లక్షలు ఇవ్వాలని, వారికి పెన్షన్ సౌకర్యం, ఈఎస్ఐపిఎఫ్ సౌకర్యం కల్పించాలని, పై అధికారుల ఒత్తిడీలు తగ్గించాలని, పని భారం తగ్గించాలని 24 డిమాండ్‌లు కూడిన వినతి పత్రాన్ని కలెక్టర్‌కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు కవిత హుస్సేన్, పద్మా, తులసి, రధా, నాగమణి, సంధ్య, విజయ, లింగమ్మ, వాణి, ముత్యాల రాణి, కనకమ్మ, వాణి, పద్మ, పద్మశ్రీ, రమణ, 300 మందితో ధర్నా నిర్వహించారు.



## వైద్య సిబ్బంది అంటువ్యాధులపై అపమ్రత్తంగా ఉండాలి

: ఎంపీడీవో సుజాత

**హాలియా, ప్రభాతవార్త. జూలై 22:** వర్షాకాలంలో వైద్య సిబ్బంది అంటువ్యాధులు గ్రామాల్లో ప్రభలకుండా ప్రజలను చైతన్యం చేయాలని ఎంపీడీవో సుజాత అన్నారు. సోమవారం ప్రజావాణిలో భాగంగా వైద్య శాఖపై పూర్తిగా సమీక్ష నిర్వహించారు. ఈసందర్భంగా మాట్లాడతూ ఏఎన్ఎమ్‌లు వారికి కేటాయించిన గ్రామాలు, అవాసలలోకి వెళ్లి ప్రజల అరోగ్యం పట్ల అప్రమత్తంగా ఉండే విధంగా వ్యవహారించాలని అదే విధంగా బాలింతలు, చిన్నారులకు పౌష్టికాహారం అందించాలన్నారు , విధుల పట్ల నిర్లక్ష్యంగావ్యవహారించకుండా బాధ్యతగా పని చేయాలని సూచించారు. ప్రజావాణిలో వివిధ మండల అధికారులు, అరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.






## మహాధర్నాను విజయవంతం చేయాలి


నడిగూడెం,జూలై22, ప్రభాతవార్త :
ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఆగస్టు 9న ఢిల్లీలో నిర్వహించే మాదిగల మహాధర్నాను విజయవంతం చేయాలని కోదాడ నియోజకవర్గ ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ బాణాల అబ్రహం కోరారు. ఢిల్లీలో జంతర్‌మంతర్ వద్ద ఎస్సీల ఎబీసీడీ వర్గీకరణకు చట్టబద్దత కల్పించేందుకు గాను పార్లమెంట్ లో బిల్లు ప్రవేశపెట్టాలని, ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 2023లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ కమిటీ వేస్తామని చెప్పి నేటికి అమలు చేయలేదని అన్నారు. గతంలో లోపూర్ కమీషన్ రామచంద్రకమీషన్, ఉషామెహరా కమీషన్ వేయగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మాదిగల చేస్తున్న పోరాటం న్యాయబద్ధమైనదని వారికి రావాల్సిన వాటాను ఇవ్వాల్సిందేనని ఆయన కమీషన్‌లు పేర్కొన్నాయని, నివేదికను కూడా కేంద్ర ప్రభుత్వానికి పంపినట్లు పేర్కొన్నారు. జరగబోయే వర్షాకాల పార్లమెంట్ సమావేశాలలో ఏబీసీడీ వర్గీకరణ బిల్లును చట్టబద్దత కల్పిస్తూ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఛలో ఢిల్లీ మహాధర్నాకు పెద్దఎత్తున ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు తరలి వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

నడిగూడెం,జూలై22, ప్రభాతవార్త :
తెలంగాణ ప్రభుత్వం ప్రకటించబోయే బడ్జెట్‌లో విద్యారంగానికి 70 శాతం నిధులు కేటాయించాలని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ అన్నారు. 1964లో కొటారి కమీషన్ ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలంటే కేంద్ర బడ్జెట్‌లో 10 శాతం, రాష్ట్రాల్లో 30 శాతం నిధులు విద్యకు కేటాయించాలని సూచించారని అన్నారు. కమీషన్ వచ్చి 60 సంవత్సరాలు దాటినా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నేటికి విద్యకు తక్కువ బడ్జెట్ కేటాయించడంతో ప్రభుత్వ విద్యనీరుగారుతుందని అన్నారు. కమీషన్ సిఫార్సులు అమలు చేయడం లేదని అంటున్నారు. విద్యారంగాన్ని పాలకులు నిర్వీర్యం చేస్తున్నారని అన్నారు. నేటికి రాష్ట్రంలో విద్యాశాఖ మంత్రిని నియమించలేదని అన్నారు. పెండింగ్‌లో ఉన్న ఉపకార వేతనాలు, ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలు వెంటనే విడుదల చేయాలని కోరారు. లేనిపక్షంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని వారు హెచ్చరించారు.

## రేపాలలో ఘనంగా కేఎల్ఎన్ వర్ధంతి

మునగాల ప్రభాతవార్త:



మండల పరిధిలోని రేపాలలో కోదాటి లక్ష్మీ నరసింహారావు 21వ వర్ధంతి రేపాలలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా గ్రామ వెలుగు నాట్యమండలి అధ్యక్ష, కార్యదర్శి మొగిలిచర్ల సత్యనారాయణ, సారిక పెదరామయ్య మాట్లాడుతూ.. కేఎల్ నరసింహారావు రేపాల గ్రామానికి ఎంతో సేవ చేశారు. వారు నాటక రంగంలో ఎన్నో బహుమతులు అందుకున్నారు. దూరదర్శన్‌లో వారు పని చేశారు. రేపాల గ్రామానికి ఎంతో గుర్తింపు వచ్చిందంటే ఆయన కృషి అన్నారు. ఈ కార్యక్రమంలో కళాకారులు పొనుగోటి రంగ, పందిరి పుల్లారెడ్డి, గనిని పెద్ద లక్ష్మీనరసింహం, సొంటో పరుశరాములు, గుండు నారాయణ, గుండు పరుశరాములు, తోకల సైదులు, గుండు వీరయ్య, ఎల్లబోయిన వాసు, గుండు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆశాలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయాలి

**సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు తుమ్మల వీరారెడ్డి :**

*నల్లగొండ అర్బన్, జులై22, ప్రభాతవార్త :*

కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ఆశాల వర్కర్స్‌కు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యాక్షులు తుమ్మల వీరారెడ్డి డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు నల్లగొండ కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి, డి.ఎం. అండ్ హెచ్‌ఓలకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన ధర్నాను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ ఆశీలకు ఇచ్చిన హామీలను అమలు కోసం ఈ బడ్జెట్ సమావేశాల్లోనే పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఫిక్స్‌డ్ వేతనం రూ. 18 వేలుకు బడ్జెట్ నిర్ణయించే అమలు చేయాలని ఆయన కోరారు. గతంలో ఇచ్చిన హామీ ప్రకారం ఆశాలకు ఇన్సూరెన్స్ రూ. 50 లక్షలు ఇవ్వాలని అదేవిధంగా మట్టి ఖర్చులకు రూ. 50 వేలు చెల్లిస్తూ ప్రభుత్వం సర్క్యులర్ జారీ చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అసెంబ్లీ పార్లమెంటు ఎన్నికలలో ఎన్నికల విదులు నిర్వహించిన ఆశాలకు డుబ్బులు వెంటనే చెల్లించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. ఆశాలకు పీఎఫ్, ఈఎస్ఐ, ప్రమాధభీమా, రిటైర్మెంట్ బెనిఫిట్స్ తదితర సమస్యలను పరిష్కరించాలన్నారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ప్రభుత్వం తన మెనిఫెస్టోలో ఆశా వర్కర్లకు వేతనాలు పెంచుతామని హామీ ఇచ్చిన హామీని నెరవేర్చలేదు అన్నారు. ఆశాలకు



ఎగ్జామ్ పెట్టి నిర్ణయాన్ని రద్దు చేయాలని, ప్రసూతి సెలవులు కల్పిస్తూ వెంటనే సర్క్యులర్ జారీ చేయాలన్నారు. ఆశాలకు ప్రతి సంవత్సరం 20 రోజుల వేతనంతో కూడిన క్యాజువల్ సెలవులు ఇవ్వాలని ఆదేవిధంగా ఆరునెలల వేతనంతో కూడిన మెడికల్ సెలవులు ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిలీల్లా అధ్యక్షులు సిహెచ్. లక్ష్మీనారాయణ, ఆశ యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డి. మహేశ్వరి, టి. వెంకటమ్మ, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సలీం, సిఐటి యు జిల్లా సహాయ కార్యదర్శి దండం పెళ్లి సత్తయ్య, ఏర్పుల యాదయ్య, సిఐటియు జిల్లా నాయకులు అద్దంకి నరసింహా, పోలె సత్య నారాయణ, వరికుప్పుల ముత్యాలు, ఆశ యూనియన్ నాయకులు రమావత్ కవిత, వసంత, పార్వతమ్మ, అనూష, పద్మ, విమల, రమావత్ శైలు, సైదమ్మ, సునీత, నిర్మల, విజయ, శైలజ, జయమ్మ పాల్గొన్నారు.

# కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేసింది



**: పల్లా నరసింహారెడ్డి**

*కొండమల్లేపల్లి, జూలై 22 ప్రభాతవార్త:*

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం వ్యవస్థలన్నింటిని నిర్వీర్యం చేసి మతోన్మాదాన్ని పెంచి పోషించి మతాలుగా, ప్రాంతాలుగా విడగొట్టి బీజేపీ పార్టీ బలోపేతం కోసం కుట్రలు చేస్తుందని ప్రజా వ్యతిరేక విధానాలను అవలంభిస్తున్న మోదీ ప్రభుత్వాన్ని నమ్మొద్దన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం రోసం సీపీఐ వారధిగా నిలిచి పోరాడుతుందని సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహ్మారెడ్డి పేర్కొన్నారు. సోమవారం కొండమల్లేపల్లి సీపీఐ మండల నిర్మాణ మహాసభ జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడుతూ ప్రధాని మోదీ ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేసి కార్పోరేట్ రంగానికి వత్తాసు పలుకుతూ లక్షలాది మంది కుటంబాలను రోడ్డు పాలు చేశారని ఎద్దేవా చేశారు. కార్మిక చట్టాలను సమూలంగా మార్చివేసి పెట్టుబడుదారులకు అనుకూలంగా మార్చడం విచాకరమని అన్నారు. కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఎర్రజెండా అండగా నిలిచి పోరాడుతుందని అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉన్న ప్రజా సమస్యలే ఎజెండగా సీపీఐ పార్టీ ప్రజల పక్షాన నిలబడి పోరాడుతుందని అన్నారు. నల్లగొండ జిల్లాలో ఎస్ఎల్‌బీసీ టన్నెల్, చర్లగూడెం రిజర్వాయర్ లిఫ్టలను ప్రభుత్వమే నిర్వహించాలని కోరారు. రానున్న బడ్జెట్ సమావేశాల్లో పేదలకు ఉపయోగపడే అంశాలపై చర్చలు జరపడంతో పాటు ఇండ్ల స్థలాల మంజూరు, రేషన్ కార్డుల మంజూరు పెన్షన్లు పెంపు వంటి హామీలను అమలుపరిచే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ప్రభుత్వ విద్యారంగాన్ని బలోపేతం చేయాలని విద్యారంగానికి అధిక నిధులు కెటాయించాలని ఆయన కోరారు. సీపీఐ మండల సమావేశానికి శేఖరాచారి అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో సీపీఐ జిల్లా సహాయ కార్యదర్శి పల్లా దేవేందర్ రెడ్డి, కౌన్సిల్ సభ్యులు ఎన్ రామస్వామి, సీపీఐ మండల కార్యదర్శి గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వి.ఆంజనేయులు, మండల సహాయ కార్యదర్శి శేఖరాచారి, సోమ్లు నాయక్, కళ్ళు చరణ్ రెడ్డి, వెంకటయ్య, పర్ష నాయక్, శ్రీనివాస్, సత్యనారాయణ, వీరస్వామి,భాస్కర్ రెడ్డి, ఆంజ నేయులు, ఇద్దయ్య, ధర్మయ్య, భిక్షమయ్య, వెంకటయ్య, దుర్గయ్య, పాండు, వెంకట్, రాములు తదితరులు పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు:

**ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి**



**కొండమల్లేపల్లి, జూలై 22 ప్రభాతవార్త:** అనుమతులు లేకుండా ఇసుకను అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు ఉంటాయని కొండమల్లేపల్లి ఎస్ఐ ముత్యాల రామ్మూర్తి తెలిపారు. సోమవారం మండల కేంద్రంలోని జేబీ కాలనీ వద్ద ఎలాంటి అనుమతి లేని ఇసుక అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్ యజమానిపై కేసు నమోదు చేసి విచారణ జరుగుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఇసుక అక్రమ రవాణా చేస్తే వ్యక్తులపై వాహన యజమానులపై చట్టపరమైన కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు.

# ఘనంగా మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు జయంతి వేడుకలు

*తుంగతుర్తి, జూలై 22 ప్రభాతవార్త:*



మండల కేంద్రంలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మహాకవి దాశరథి కృష్ణమాచార్యులు జయంతి వేడుకలను తాటికొండ సీతయ్య ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ మేరకు వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడారు. నిజం ప్రభువును ఎదిరిస్తూ అనేక పోరాటాలు చేసి రచనలు రచించారని, నా తెలంగాణ కోటి రత్నాల వీణ అని గర్వంగా ప్రకటించి ఈనాటి ఉద్యమానికి ప్రేరణనందించిన మహానీయుడని కొనియాడారు. దాశరథి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు గుండగాని రాములుగౌడ్, పట్టణ అధ్యక్షుడు గోపగాని శ్రీనివాస్‌గౌడ్, బొంకూరి శ్యామ్, లకావత్ యాకు నాయక్, తడకమళ్ల రవికుమార్, మల్లెపాక వెంకన్న, గునిగంటి సంతోష్ గౌడ్, కొండగడుపుల వెంకటేష్, బొజ్జ సాయికిరణ్, గోపగాని వెంకన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.




# బిసి డిక్లరేషన్ అమలుకై బిజెపి నేతల వినతి

*కట్టంగూర్,జూలై 22,ప్రభాతవార్త*



తెలంగాణలో ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని కోరుతూ బిజెపి ఓబిసి మోర్చ మండల అధ్యక్షులు బొడ్డుపల్లి ఆంజనేయులు ఆధ్వర్యంలో సోమవారం మండల తహశీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు.ఈసందర్భంగా బిజెపి మండల పార్టీ అధ్యక్షులు పబ్బు వెంకటేశ్వర్లుగౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు బిసి డిక్లరేషన్ పేరుతో బిసిలకు ఇచ్చిన హామీలన్నీ 100రోజుల లోపే అమలు చేస్తామని ప్రగల్భాలు పలికి నేటికి ఆరు నెలలు పూర్తి అవుతున్న ఒక్క హామీని నెరవేర్చలేదని విమర్శించారు. కాంగ్రెస్‌పార్టీకి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు.లేనిఎడల బిజెపి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన కార్యక్రమాలను చేపడుతామని హెచ్చరించారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఓబిసి సెల్ జిల్లా ఉపాధ్యక్షులు మునుకుంట్ల గణేష్, బిజెపి మండలపార్టీ ప్రధాన కార్యదర్శి గున్నాల నాగరాజు, జిల్లా నాయకులు కోమటి భాస్కర్, జలెంద్రాచారి, నీలం నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# లంబాడీ ఐక్యవేదిక జిల్లా ఇన్‌చార్జిగా జర్పుల తిరుపతినాయక్

*డిండి, జూలై 22,ప్రభాతవార్త*



లంబాడీల ఐక్యవేదిక (లైవ్) నల్లగొండ జిల్లా ఇన్‌చార్జిగా మండలంలోని ప్రతాప్‌నగర్ వాస్తవ్యులు జర్పుల తిరుపతినాయక్‌ను నియమిస్తూ ఆసంఘం రాష్ట్ర చీఫ్ కోఆర్డినేటర్ జాదవ్ రమేష్‌నాయక్ గుగులోత్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. కాగా తిరుపతినాయక్ గతంలో దేవరకొండ నియోజకవర్గ ఇన్‌చార్జిగా పనిచేస్తూ అందరికి అందుబాటులో ఉంటూ జాతికోసం చేస్తున్న సేవా కార్యక్రమాలను గుర్తించి జిల్లా ఇన్‌చార్జిగా నియమించారు.ఈసందర్భంగా జర్పుల తిరుపతినాయక్ మాట్లాడుతూ తనపై ఎంతో నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన గౌరవ రాష్ట్ర సమన్వయకర్త గుగులోతు రమేష్‌నాయక్‌కు, రాష్ట్ర అధ్యక్షలు డాక్టర్ రాజ్‌కుమార్‌కు కృతజ్ఞతలు తెలిపారు. వారి నమ్మకాన్ని వమ్ముచేయకుండా జాతి సమస్యల సాధనకు శక్తి వంచనలేకుండా కృషి చేస్తానని చెప్పారు.

# రైతుబీమా దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం

**డిండి, జూలై 22,ప్రభాతవార్త** మండలకేంద్రమైన డిండిలో వ్యవసాయశాఖ కార్యాలయంలో సోమవారం రైతు బీమా దరఖాస్తులను స్వీకరించారు. ఈకార్యక్రమంలో దేవరకొండ డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీమతి ఆర్.శ్రీలక్ష్మి, మండల వ్యవసాయాధికారి నాగేశ్వరరావు,వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీమా కోసం గత జూన్ 28వతేదీలోపు పట్టాదారు పాసుపుస్తకాలు కలిగిన రైతులు రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. అర్హులైన రైతులు తమ తమ దరఖాస్తులను ఆగస్టు 5వతేదీలోపు అందజేయాలని కోరారు. రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవడానికి పట్టాదారు పాసుపుస్తకం జీరాక్స్, నామిని ఆధార్‌కార్డు జీరాక్స్, దరఖాస్తు ఫాంలకు జతచేసి సంబంధిత వ్యవసాయ విస్తకరణ అధికారికి అందజేయాలన్నారు. అదేవిధంగా గతంలో దరఖాస్తు చేసుకున్న రైతులు తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న కాంగ్రెస్‌పార్టీ

**చండూరు,22జులై,ప్రభాతవార్త:** ఎన్నికల సమయంలో తెలంగాణ ప్రజలకు ఇచ్చిన 2లక్షల రైతు రుణమాఫీ మాటను కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుందని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు అనంత చంద్రశేఖర్‌గౌడ్ అన్నారు.స్థానిక ఇందిరాగాంధధీ చౌరస్తాలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి,స్థానిక ఎమ్మెల్యే రాజగోపాల్‌రెడ్డి చిత్రపటాలకు సోమవారం పాలాభిషేకం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏకకాలంలో 2 లక్షల రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుందని అన్నారు.అదేవిదంగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలన్నింటినీ ఖచ్చితంగా అమలు చేస్తుందని అన్నారు.రైతు శ్రేయస్సు కోరకునే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమే అన్నారు. ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి,ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మండల,పట్టణ ప్రజల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారుర.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కొరిమి ఓంకారం,మున్సిపాలిటీ వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకన్న యాదవ్, గాంధీజీ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు,



మాజి సర్పంచ్ కోడి గిరిబాబు, కౌన్సిలర్లు మంచుకొండ కీర్తి సంజయ్, కోఆప్షన్ సభ్యులు మహ్మద్ ముజాహిద్,నల్లగంటి మల్లేశం,కావలి ఆంజనేయులు, భూతరాజు ఆంజనేయులు,సాపిడి రాములు,భూతరాజు వేణు,భీమనల్లి శేఖర్, ఇరిగి వెంకటేశం,గండూరి జనార్ధన్,గంజి వెంకటేశం, అంజి,శంకర్,నరేందర్,తదితరులు పాల్గొన్నారు.

## ఓబిసి మోర్చా ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతి



**చండూరు రూరల్,22జులై,ప్రభాతవార్త:** ఓబిసి మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు బసి డిక్లరేషన్‌ను వంద రోజులలో పూర్తి చేస్తామని చెప్పి అధికారంలో వచ్చి నేటికి 7 నెలలు గడిచినా కానీ బిసి కులాలకు ఇచ్చిన వాగ్దానాలను ఏ ఒక్కటి నెరవేర్చలేదని బిజెపి ఓబిసి మోర్చా నాయకులు ఆరోపించారు. బిజెపి ఓబిసి మోర్చా రాష్ట్ర శాఖ పిలుపు మేరకు సోమవారం రెవెన్యూ కార్యాలయంలో తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఓబిసి మండల అధ్యక్షుడు మాదగోని వెంకన్న గౌడ్,పట్టణ అధ్యక్షుడు గండు శ్రీకాంత్, రాష్ట్ర అధికార ప్రతినిధి కోమటి వీరేశం,పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్,జిల్లా నాయకులు సముద్రాల వెంకన్న, పిన్నింటి నరేందర్‌రెడ్డి, భూతరాజు శ్రీహరి,మాదగోని నాగార్జున,తలకమ్మల శ్రీధర్, పడసనబోయిన శ్రీను,బొబ్బిలి శివ,బోయపల్లి సాయి,కటికం నరేష్,ఆవుల అశోక్,దోటి శ్రీనివాసులు,కట్కూరి రామలింగం ,ఉంగరాల దిలీప్,తదితరులు పాల్గొన్నారు.

## దాశరధి కృష్ణమాచార్య జీవితం యువతకు స్ఫూర్తిదాయకం

**హాలియా, ప్రభాతవార్త. జూలై 22:** ప్రజాకవి, తెలంగాణ సాయుధ పోరాట స్ఫూర్తి ప్రధాత దాశరధి కృష్ణమాచార్య జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకమని అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం దాశరధి కృష్ణమాచార్య శత జయంతి కార్యక్రమాన్ని సోమవారం హాలియాలో పీఅర్‌టీయు టీఎస్ అధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా అయన చిత్రపటానికి పలువురు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా వీరోచితంగా పోరాడి జైలు జీవితం గడిపిన గొప్ప ప్రజాకవి దాశరధి కృష్ణమాచార్య అని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం కోసం ప్రజలను చైతన్యం చేసిన ప్రజాగొంతుక అని, నా తెలంగాణ కోటి రతనాల



వీణ అని తాడిత పీడిత ప్రజలను అన్ని వర్గాల ప్రజలను చైతన్యం చేసిన గొప్ప పోరాట యోధుడు అని కొనియాడారు. కార్యక్రమంలో పీఅర్‌టీయు టీఎస్ రాష్ట్ర అసొసియేట్ అధ్యక్షులు కొంగరి సత్యనారాయణ, నెమలి వెంకట్‌రెడ్డి, ఉపాధ్యాక్షులు మందా సైదులురావుగౌతమ్, మారం రవీందర్, మేదరి దేవేందర్, మొక్క పరుశురాంగౌడ్, కూన్‌రెడ్డి సైదిరెడ్డి, అకురాతి అమృతయ్య, జంగాల సైదులుతదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

: రమావత్ రవిందర్‌కుమార్

**పెద్దఅడిశర్లపల్లి,జూలై22,ప్రభాతవార్త:** పిఏపల్లి మండలంలోని బాలాజీనగర్‌తండాకు శ్రీ వెంకటేశ్వరస్వామి దేవాలయం పూజరి మేగావత్ జాన్య,బాణాలకుంట తండాకు చెందిన హరిచంద్ నాయక్‌లు మృతి చాలా బాదాకరమని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అద్యక్షులు,దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రమావత్ రవిందర్‌కుమార్ అన్నారు,సోమవారం నాడు గ్రామంలో వారి చిత్ర పటాన్నికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు,అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి ప్రగఢ సానుభుతి తెలిపారు,ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అద్యక్షులు యెల్గూరి వల్లపురెడ్డి, నాయకులు మాద సుదాకర్‌గౌడ్,,బీసీ సెల్ మండల అద్యక్షులు బొడ్డుపల్లి మహేందర్,కర్నాటి రవి,కృష్ణరెడ్డి,రమావత్ రవి,రాయనబోయిన శ్రీను,కుంటిగోర్ల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తున్న

..కస్తూరి ఫౌండేషన్

**చండూరు,22జులై,ప్రభాతవార్త:** చండూరు మున్సిపాలిటీ పరిధిలోని అంగడిపేట ప్రాథమిక పాఠశాలో చదివే పేద విద్యార్థులకు కస్తూరి ఫౌండేషన్ చైర్మన్ కస్తూరి చరణ్ సహకారంతో నోట్‌బుక్స్,బ్యాగ్స్,మహనీయుల చిత్రపటాలను సోమవారం చండూరు మున్సిపల్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్,అనంత చంద్రశేఖర్‌గౌడ్‌లు పంపిణి చేశారు.ఈ సందర్భంగా వారు కస్తూరి చరణ్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కస్తూరి ఫౌండేషన్ సభ్యులు పిన్నింటి నరేందర్‌రెడ్డి,వీరమల్ల కార్తీక్ గౌడ్,కొప్పు రామకృష్ణ, పాఠశాల ప్రధానోపాద్యాయులు దోటి కిషన్ ప్రసాద్,నాయకులు నల్లగంటి మల్లేశం, గండూరి జనార్థన్,కొంపల్లి వెంకటేష్‌గౌడ్,ఇరిగి వెంకటేష్,ఇరిగి రామకృష్ణ,బూతరాజు స్వామి,శ్రీకాంత్,కడారి ఆంజనేయులు, మర్రి మల్లేష్,ఇరిగి మల్లేష్,బొల్లం అశోక్,తదితరులు పాల్గొన్నారు.



మునుగోడు వార్త

## ఐఐటి ఖరగ్‌పూర్ నందు సీటు సాధించిన సన్‌షైన్ విద్యార్థి

**చండూరు,22జులై,ప్రభాతవార్త:**




ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించి,ప్రకటించిన ఐఐటి జెఈఈ మెయిన్స్ నందు సన్‌షైన్ విద్యార్థి కడారి వినయ్ దేశవ్యాప్తంగా 1604 ర్యాంకు సాధించిన ఐఐటి ఖరగ్‌పూర్‌లో సీటు సాధించాడు.ఈ సందర్భంగా వినయ్‌ని పాఠశాలలో సోమవారం ఘనంగా సన్మానించారు.పాఠశాల కరస్పాండెంట్ కోడి వెంకన్న మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే ఐఐటి విద్యను బోధించడం ద్వారా ఇటువంటి ఫలితాలను సాధించవచ్చుని ,మారుమూల గ్రామీణ ప్రాంతమైన నెర్మట విద్యార్థి కడారి వినయ్‌ని ఆదర్శంగా తీసుకొని భవిష్యత్తులో ఉన్నత శిఖరాలను అధిరోహించి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలని విద్యార్థులకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కోడి సుష్మ,ప్రిన్సిపాల్ రవికాంత్,వినయ్ తండ్రి కడారి నర్సింహ,అద్యాపకులు పాల్గొన్నారు.

## రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి రావాలని కోరుతూ పాదయాత్ర

..లింగోజు కిరణ్‌కుమార్



**చండూరు,22జులై,ప్రభాతవార్త:** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి రావాలని కోరుతూ మండల పరిధిలోని శిర్దేపల్లి గ్రామానికి చెందిన లింగోజు కిరణ్ కుమార్ చెరువుగట్టు దేవాలయం నుండి శ్రీశైలం వరకు పాదయాత్ర చేపట్టారు.ఆయన వెంట భిక్షం ఉన్నారు.ఆయన పాదయాత్రకు సంఘీభావం తెలిపినవారిలో కాంగ్రెస్ నాయకులు ఐతరాజు మల్లేష్,భూతరాజు వేణు,గండూరి జనార్ధన్,మహ్మద్ ముజావుద్దిన్,వహీద్,కారింగు చిరంజీవి,తదితరులు ఉన్నారు.

## గబ్బర్ సత్యనారాన కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ నాయకులు



**తిరుమలగిరి ప్రభాతవార్త:** తిరుమలగిరి మున్సిపాలిటీలో ప్రముఖ వ్యాపారవేత్త గబ్బెట స త్య నా రా య ణ పరమపందించిన సందర్భంగా సంతాప కార్య క్రమానికి హాజరై వారి చిత్ర పటానికి పుష్పాంజలి ఘటించిన రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులను విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు హనుమంతు, యాకవ రెడ్డి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, మూల వెంకన్న, వంగూరి అంజయ్య, పాక మహేష్, కొండా సోమయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.




# లక్ష కోట్ల బడ్జెట్ కేటాయించి మూసీ ఆధునీకరణ పర్యాటక కేంద్రంగా అభివృద్ధి చేయాలి : జూలకంటి రంగారెడ్డి

**కేతేపల్లి, జులై 22, ప్రభాతవార్త:**

సిపిఐఎం పార్టీ కేతేపల్లి మండల కమిటి ఆధ్వర్యంలో చేపట్టిన పాదయాత్రను సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ముఖ్య అతిధిగా హాజరై పాల్గొని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మూసీ ప్రాజెక్టు ఉమ్మడి నల్లగొండ జిల్లాలో రెండవ పెద్ద ప్రాజెక్టుగా నాలుగు టిఎంసిల నీటి సామర్థ్యంతో సుమారు 40వేల ఎకరాలకు సాగునీరు అందిస్తున్నటువంటి కేతేపల్లి సూర్యాపేట నకిరేకల్, మిర్యాలగూడ, నల్లగొండ మరియు సూర్యాపేట పట్టణానికి సాగునీరు మరియు తాగునీరు అందిస్తున్నటు వంటి నేడు పూడిక పేరుకుపోయిన రెండు టిఎంసీల నీటితో సగం పారుగంతకే పరిమితమైంది. మూసీ కూడికను తొలగించి పూర్తి స్థాయిలో నీటి నిలువ ఉండే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని అన్నారు. మూసీ ఆధునీకరించి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి పరచాలని దానికోసం రేపు జరగబోయే బడ్జెట్ సమావేశంలో మూసీకి తగిన నిధులు కేటాయించాలి అని డిమాండ్ చేశారు. మూసీ కుడి కాలువ పై భాగంలో ఉన్నటువంటి గ్రామాలకి గుడివాడ ఇప్పలగూడెం కొర్లపాడు, కొండకిందిగూడెం, ఇనుపాముల బండి గ్రామాలకు లిఫ్ట్ ద్వారా నీటిని అందించి చెరువులు కుంటలు నింపాలని అన్నారు. మూసీ గురుకుల పాఠశాలలను పీజీ వరకు అభివృద్ధి పరచాలని మూసీల అంతర్జాతీయ పాఠశాలను ప్రభుత్వం నిర్మించడానికి అనువైన ప్రదేశం తగిన నిధులు కేటాయించి మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం పార్టీ జెండా ఊపి పాదయాత్రను ప్రారంభించారు. పాదయాత్ర మూసీ నుండి బొప్పారం కాసనగూడ మేడిపల్లి గూడెం, గుడివాడ, ఇప్పలగూడెం, కొర్లపాడు మీదుగా కేతేపల్లి మండల కేంద్రానికి చేరుకొని ఎమ్మార్వోకి వినతి పత్రం ఇవ్వనైనది. అనంతరం సీపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి పాదయాత్ర బృందాన్ని ఉద్దేశించి



ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పాదయాత్రలో పాల్గొన్నవారు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యురాలు కందాల ప్రమీల, సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు బొజ్జచిన్నవెంకులు, సిపిఎం పార్టీ జిల్లా కమిటి సభ్యులు రాచకొండ వెంకన్న, మండల కార్యదర్శి చింతపల్లి, మాజీ మండల కార్యదర్శి లకపాక రాజు, ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి కుమ్మరి శంకర్, కోట లింగయ్య, సుంకర సత్తయ్య, గుండగాని భాగ్యమ్మ, అల్లి ప్రభాకర్, పాల్వాయి కేశవులు, వంగూరి వెంకన్న, నీలం సైదులు, సుగుణమ్మ, గోలి ఎల్లయ్య, బండమీది అంజయ్య, కుకుట్ల శోభన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# విద్యతోనే ఉన్నతస్దానం లభిస్తుంది ; పద్మశ్రీ డాక్టర్ కూరెళ్ళ




**రామన్నపేట, జూలై22 ప్రభాతవార్త**

విద్యతోనే ఉన్నత స్దానం లభిస్తుందని పద్మశ్రీ పురస్కార గ్రహీత డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య స్పష్టం చేశారు. హైదరాబాద్‌కు చెందిన రిలయబుల్ ట్రస్ట్ ఆద్వర్యంలో మండలంలోని వెల్లంకి గ్రామంలో ఉన్న ప్రభుత్వ జెడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్దులకు సమకూర్చిన 3.50 లక్షల రూపాయల విలువైన బ్యాగులను, పుస్తకాలను సోమవారం ఆయన అందజేశారు. ఈ సందర్భంగా కూరెళ్ళ మాట్లాడారు. ధర్మగుణం ఎంతో గొప్పదని, దానం చేయడం అందరికీ సాధ్యంకాదని, ధనవంతులైనంత మాత్రాన ధర్మదాత అనలేమన్నారు. రిలయబుల్ ట్రస్ట్ ద్వారా వేలాదిమంది అన్నార్దులకు, అభాగ్యులకు, పేదలకు, విద్యార్దులకు, పాఠశాలల అభివృద్ధికి అవసరమైన సహాయసహాకారాలు అందించడం అభినందనీయమని విఠలాచార్య తెలిపారు. విద్యార్దులు ఇలాంటి సేవలను వినియోగించుకోవాలని, మోక్షగుండం విశ్వేశ్వరయ్య, అబ్దుల్ కలాం లాగా గొప్పస్దాయికి ఎదిగి గ్రామానికి తల్లిదండ్రులకు కీర్తిని తీసుకురావాలని సూచించారు. రిలయబుల్ ట్రస్ట్ మేనేజరు తుపాకుల రవి మాట్లాడుతూ చదువే అన్నిటికీ మూలమని, కష్టనష్టాలు ఎన్ని ఎదురైనా చదువు కొనసాగించి ఉన్నతస్దాయికి చేరుకోవాలని వివరించారు. వేలాదిమంది విద్యార్దులకు అనాధ శరణాలయాల్లోని పిల్లలకు తమ ట్రస్ట ద్వారా చదువును కొనసాగించేందుకు సహకారం అందిస్తున్నామని పేర్కొన్నారు. స్దానిక ఎస్సై మల్లయ్య మాట్లాడుతూ విద్యార్దులకు అన్నిటికంటే క్రమశిక్షణ ప్రధానమైందని, దురలవాట్లతో వారి జీవితాలు నాశనం అవుతాయని తెలిపారు. అమ్మ ఆదర్శ పాటశాల కమిటీ చైర్మన్ కూరెళ్ళ ఉదయరాణి మాట్లాడుతూ తమ పాఠశాల విద్యార్దులు ఉత్తమ ఫలితాలు సాదిస్తున్నారని, ఇకముందు సైతం ఆదర్శ పాఠశాలగా అభివృద్ధి చేసుకుంటామన్నారు. అనంతరం ట్రస్ట్ చైర్మన్ రవి డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాద్యాయులు తంగళ్ళ సురేందర్‌రెడ్డి, ఉపాద్యాయులు సత్తిరెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, యాదగిరి, పారిజాత, ఉమామహేశ్వరి, సీనారెడ్డి, రవికుమార్, స్వప్న, జ్యోతి, నర్మద, రేణుక, హేమలత పాల్గొన్నారు.

## ట్రైకార్ చైర్మన్‌ని కలిసిన సక్రు నాయక్

**పెద్దవూర, జూలై 22 ప్రభాతవార్త:**



హైదరాబాద్ సంక్షేమ భవన్‌లో ట్రైకార్ చైర్మన్, లంబాడ హక్కుల పోరాట సమితి వ్యవస్థాపక జాతీయ అధ్యక్షులు డాక్టర్ బెల్లయ్యనాయక్‌ను సోమవారం సక్రునాయక్ కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సక్రు నాయక్ మాట్లాడుతూ లంబాడ హక్కుల పోరాట సమితి వర్కింగ్ ప్రెసిడెంట్‌గా తన మీద నమ్మకంతో బెల్లయ్య నాయక్ నియమించిన సందర్భంగా తనకు ఎంతో రుణపడి ఉంటానని తెలియజేశారు. ఎల్‌ఎస్పీఎస్ సంఘంలో గత 14 సంవత్సరాల నుండి అలుపెరగని పోరాటాలు చేస్తూ అనేక సమ్యలకు పరిష్కరిస్తూ ముందుకు నడుస్తున్న తనను రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా నియమించిన బెల్లయ్య నాయక్‌కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఏఎమ్మార్పీ ప్రధాన కాల్వకు నీటి విడుదల

**పెద్దఅడిశర్లపల్లి,జూలై22,ప్రభాతవార్త:**

జిల్లాలో తాగునీరు అవసరాల నిమిత్తం ఉదయ సముద్రాన్ని నింపేందుకు ఏఎమ్మార్పీ ప్రధాన కాల్వకు సోమవారం నాడు ఆధికారులు రంగారెడ్డిగూడెం స్టేజీ వద్ద ఉన్న ప్రధాన గేట్లను ఎత్తివేశారు, 500క్యూసెక్కులు, రెండో రోజు నుంచి 1000 క్యూసెక్కులు ప్రదాన కాల్వ విడుదల చేయాగా ప్రస్తుతం ఏఎమ్మార్పీ నుండి రెండు మోటర్ల ద్వారా 800 క్యూసెక్కులు విడుదల చేసు _న్నారు, ప్రస్తుతం ఏకేబీఆర్ రిజర్వాయర్ నీటి మట్టం 244.3ఎప్ఆర్ఎల్‌కు చేరుకుంది, పదిరోజుల పాటు నీటిని ఉదయ సముద్రాన్నికి విడుదల చేయనున్నారు, ఇందుకు అక్రమంగా నీటినీ తరలిస్తే చర్యలు తీసుకుంటామని ఇరిగేషన్ అధికారులు హెచ్చరిస్తున్నారు, ఈ కార్యక్రమంలో ఎస్ఈ గంగం శ్రీనివాస్‌రెడ్డి, ఈఈ జివి.సత్యనారయణ, డిప్యూటీ డిఈలు చక్రపాణి, నాగయ్య, ఏఈ శ్రావణ్‌కుమార్ పాల్గొన్నారు.



## ఘనంగా ఖర్గే పుట్టిన రోజు వేడుక

**కేతేపల్లి, జులై 22, ప్రభాతవార్త:**




కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు ఖర్గే పుట్టినరోజు సందర్భంగా కేతేపల్లి మండలం చీకటిగూడెం గ్రామంలో కోట పుల్లయ్య డిసిసి కార్యదర్శి సమక్షంలో కేక్‌కట్ చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో ముఖ్య అతిధిగా టిపిసిసి ముస్లిం మైనార్టీ సెల్ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎండి యూసుఫ్‌జానీ , చెరుకుపల్లి మాజీ సర్పంచి బోస్కా ప్రసాద్, దాచేపల్లి నర్మదా నాగేశ్వరావు, కోట పూర్ణభాయ్, ఎన్ఎస్ఐ మండల అధ్యక్షులు, బుద్దే గణేష్ ఓబిసి కేతేపల్లి మండల ఉపాధ్యక్షులు కోట సైదులు, నల్లపు లింగయ్య, చింతం రాజు, చిరంజీవికోట వెంకటయ్య, తదితరులు ఆధ్వర్యంలో కేక్‌కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు.

## ఎయిమ్స్‌లో 4 ఏళ్ల చిన్నారి చేతికి శస్త్ర చికిత్స

### అంటుకున్న వేళ్లను విడదీసిన వైద్యులు





**బీబీనగర్, జూలై 22 ప్రభాతవార్త** యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల కేంద్రంలోని ఎయిమ్స్ ఆస్పత్రిలో సోమవారం ఎయిమ్స్ డైరెక్టర్ ప్రొ.వికాస్ బాటియా మెడికల్ సూపరిండెంట్ డా॥అభిషేక్ అరోరా సూచన సలహాల మేరకు నాలుగేళ్ల చిన్నారి చేతికి శస్త్ర చికిత్స నిర్వహించి చేతి వేళ్లను వేరు చేశారు. చేతికి గల వేళ్ల అతుక్కపోగా వాటికి శస్త్ర చికిత్స నిర్వహించి వేరు చేసే శస్త్ర చికిత్స విజయవంతమైనట్లు డా॥మూల రోహిత్ బాబు తెలిపారు. ఈ శస్త్ర చికిత్సను సుమారు 2.5 గంటల పాటు నిర్వహించినట్లు తెలిపారు. రెండు వేళ్లను పట్టణాళాలు చర్మంతో కలిసి చిక్కుకున్న నరాలు జాగ్రత్తగా వేరు చేసినట్లు తెలిపారు. వేరు చేసిన వేళ్లపై అదనపు చర్మాన్ని అడ్డు కట్టినట్లు తెలిపారు. సాదారణ ఫిజియోధెరఫీతో పాటు మూడు నెలల పాటు పర్యవేక్షణ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కేసుతో పాటు పాలి డాక్టీలి(అదనపు వేళ్లు), కాంప్టోడాక్టీలి (వంగిన వేళ్లు), బ్రాంచి డాక్టీలి(చిన్న వేల్లు) కాలిన గాయాల తర్వాత చేతి వైకల్యాలకు ఆస్పత్రిలో శస్త్ర చికిత్స నిర్వహించనున్నట్లు తెలిపారు. శస్త్ర చికిత్సలో డా॥బర్న్లుతో పాటు ప్లాస్టిక్ సర్జరీ విభాగం సిబ్బంది పాల్గొన్నారు.

## జంతుశాస్త్ర విభాగంలో లక్ష్మికి డాక్టరేట్

**ఎడ్యుకేషన్ కేయూ, జూలై 22 ప్రభాతవార్త :**

కేయూ జంతుశాస్త్ర విభాగ పరిశోధకురాలు లక్ష్మీ మెరుగు కు విశ్వవిద్యాలయ పరీక్షల నియంత్రణ అధికారి ఆచార్య ఎస్.నరసింహచారి డాక్టరేట్ ప్రకటించారు. డాక్టర్ లక్ష్మీ మెరుగు సీజనల్ అబున్డెన్స్ ఆఫ్ సాయిల్ ఇన్‌హాబిటింగ్ ఆర్థ్రోపోడ్స్ ఇన్ ఫారెస్ట్ అండ్ ఆగ్రో ఏకోసిస్టమ్స్ ఇన్ వరంగల్ డిస్ట్రిక్ట్ అనే అంశంపై విభాగ ఆచార్యులు ఆచార్య ఈసం నారాయణ పర్యవేక్షణలో పూర్తిచేవారు. నర్సంపేటకు చెందిన డాక్టర్ లక్ష్మీని పలువురు బోధన బోధనేతర సిబ్బంది, పరిశోధకులు విద్యార్థులు అభినందించారు.

# అంశాలపై అవగాహన పెంచేలా శిక్షా సప్తాహ్



ప్రభుత్వ పాఠశాలల్లో ప్రారంభం
ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3,203 పాఠశాలలు
నేడు బోధనా పద్ధతుల ప్రదర్శన, సదస్సుల నిర్వహణ
ఏదో ఒక పిరియడ్‌లో కార్యక్రమాలు నిర్వహణ

**ప్రభాతవార్త, సూర్యాపేట:**

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసే దిశగా ప్రభుత్వము పలు కార్యక్రమాలకు శ్రీకారం చుడుతుంది. ఇప్పటికే ప్రభుత్వ పాఠశాలల్లో కనీస సౌకర్యాలు కల్పించేందుకు మన ఊరు మన బడి కార్యక్రమంలో భాగంగా నిధులు మంజూరు కావడంతో పనులు చేపట్టారు. ఇప్పటికీ పలు పాఠశాలల్లో మన ఊరు మన బడి పనులు కొనసాగుతున్నాయి. కనీస సౌకర్యాలు కల్పించడంతోపాటు ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలను తీర్చిదిద్దాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని అమలు చేస్తున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాలల్లో భాగంగా మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ఇప్పటికీ పనులు పాఠశాలల్లో కొనసాగుతున్నాయి. ఉచితంగా నోటు పుస్తకాలు, పాఠ్య పుస్తకాలు, ఒక్కొక్క విద్యార్థికి రెండు జతల యూనిఫామ్, మధ్యాహ్న భోజనం తదితర పథకాలను పాఠశాలల్లో అమలు చేస్తూ విద్యార్థుల సంఖ్య పెంపకం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో నూతన జాతీయ విద్య విధానంలో భాగంగా ప్రభుత్వ పాఠవాలల్లో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించాలని సమగ్ర శిక్ష అభియా ఆదేశాలు జారీ చేసింది. నూతన విద్యా విధానం అమల్లోకి వచ్చి నాలుగు సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా ప్రత్యేక కార్యక్రమాల అమలకు ప్రభుత్వము ముందుకొచ్చింది. రోజు ఒకటో తరగతి నుంచి రెండో తరగతి వరకు, మూడు నుంచి ఐదవ తకరగతి వరకు, ఆరు నుండి పదవ తరగతి వరకు వేరువేరుగా కార్యక్రమాలు అమలు చేసేందుకు జిల్లా విద్యాశాఖ అధికారులు కార్యాచరణను రూపొందించి సోమవారం ప్రారంభించారు. డిఈఓ, ఎంఈఓ, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పర్యవేక్షించేలా శిక్షా సప్తాహ్ కార్యక్రమం ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా సోమవారము ప్రారంభమైంది. ఈనెల 29 వరకు శిక్షా సప్తాహ్ కార్యక్రమం కొనసాగనుంది. మొదటిరోజు ఆహారము కూరగాయలు అంశంపై స్వతహాగా కథనాలు రాయించారు. వీటిని ఎలా ఆదా చేయాలి తోటి వారికి ఎలా సాయం చేయాలని అంశంపై విద్యార్థులతో నినాదాలు సిద్ధం చేశారు. వ్యర్థాలతో రకరకాల బొమ్మల తయారీపై అవగాహన, చార్జుల తయారీ అంశాలు చేయించారు. నేడు పాఠశాలలో అమలు చేసే ఎఫ్ఎల్ఎన్ కార్యక్రమానికి సంబంధించి ఉపాధ్యాయులు బోధన పద్ధతులు ప్రదర్శించాల్సి ఉంటుంది. సదస్సులు నిర్వహించడంతోపాటు కథలు చెప్పాలి. ఈనెల 24న క్రీడా దినోత్సవం నిర్వహిస్తారు. విద్యార్థులకు దేశీయ ఆటలు ఆడించడంతోపాటు క్రీడలతో కలిగే లాభాలు తెలియజేస్తారు. ఈనెల 25న సాంస్కృతిక దినోత్సవం చేపడతారు. పలు భాషలు, వేషధారణ, వస్త్రధారణ పద్ధతులపై అవగాహన పెంపొందిస్తారు. హస్త కళలు, నృత్యాలు, నాటకాలు, చిత్రలేఖనము వేయించచి విద్యార్థుల్లో ఉత్సాహాన్ని నింపుతారు. 26న సాంకేతిక నైపుణ్య దినోత్సవంలో భాగంగా జీవాధారణ, వృక్ష జంతువుల, కోడింగ్ ఛాలెంజ్ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తారు. పలు చారిత్రాత్మకమైన స్థలాలను సందర్శించి విద్యార్థులతో వర్క్ షాప్‌లు నిర్వహిస్తారు. 27న పాఠశాలల్లో న్యూట్రిషన్ డే నిర్వహిస్తారు. ఎకో క్లబ్బులు ఏర్పాటు చేసి క్లబ్బుల్లో సభ్యుల భాగస్వామ్యంతో మొక్కలు, కూరగాయల తోటలు పెంపకము సంరక్షణ చర్యలు తెలియజేస్తారు. 28న సామాజిక భాగస్వామ్య దినోత్సవం నిర్వహిస్తారు. విద్య, విద్యేతర అంశాలలో అందర్నీ భాగస్వామ్యము చేయనున్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో 3, 208 పాఠశాలలు ఉన్నాయి. సూర్యాపేట జిల్లాలో 998, నల్లగొండ జిల్లాలో 1,483 పాఠశాలలు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 729 పాఠశాలలు ఉన్నాయి. ఆయా పాఠశాలల్లో 2.12 లక్షల మంది విద్యార్థులు చదువుకుంటున్నారు. సూర్యాపేట జిల్లాలో 66,999 మంది విద్యార్థులు, నల్లగొండ జిల్లాలో 88,806 మంది విద్యార్థులు, యాదాద్రి భువనగిరి జిల్లాలో 55,204 మంది విద్యార్థులు ఉన్నారు. విద్యాశాఖ ఉన్నత అధికారులు ఆదేశాలు జారీ చేయడంతో సోమవారము ఉమ్మడి నల్లగొండ జిల్లా వ్యాప్తంగా శిక్షా సప్తాహ్ కార్యక్రమము ప్రారంభమైంది. విద్యార్థుల్లో విజ్ఞానాన్ని పెంచే విధంగా ఈ కార్యక్రమాలను అమలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వము కార్యాచరణను రూపొందించడంతో సమగ్ర శిక్ష అభియాన్ ఆదేశాలు జారీ చేసింది. ప్రతిరోజు ఏదో ఒక పిరియడ్‌లో శిక్ష సప్తాహ కార్యక్రమాన్ని కొనసాగించాలని అధికారులు జారీ చేసిన ఆదేశాల్లో పేర్కొన్నారు. ఈనెల 29 వరకు నిర్ణయించిన షెడ్యూల్ ప్రకారం కార్యక్రమాలు కొనసాగించేలా ఆయా మండలాల్లో ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. విద్యార్థులకు చదువుతోపాటు విజ్ఞానాన్ని పెంపొందించటం వివిధ అంశాలపై అవగాహనను కల్పించేందుకు శిక్ష సప్తాహ కార్యక్రమాన్ని చేపడుతున్నారు. కేవలము విద్యార్థులు పాఠ్యపుస్తకాల పరిజ్ఞానానికి పరిమితం కాకుండా ఇతర అంశాలపై కూడా అవగాహన పెంపొందించేందుకు ఈ కార్యక్రమము తోడ్పడుతుంది. ఇది ఇలా ఉండగా డ్రగ్స్ నియంత్రణకు ఉన్నత పాఠశాలలో ప్రహరీ క్లబ్స్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వము ఆదేశాలు జారీ చేసింది. ప్రభుత్వ, ప్రైవేటు ఉన్నత పాఠశాలలో ప్రహరీ క్లబ్స్ ఏర్పాటు చేయనున్నారు. 14 మందితో ఈ క్లబ్బులు ఉంటాయి. ప్రధానోపాధ్యాయుడు అధ్యక్షుడిగా ఉంటాడు. పాఠశాల స్థాయిలోనే విద్యార్థులను మత్తు పదార్థాలకు దూరం చేయాలనే ఉద్దేశంతో ప్రభుత్వము ప్రహరీ క్లబ్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించింది. ప్రధానోపాధ్యాయుడు అధ్యక్షుడిగా ఉండగా, సీనియర్ ఉపాధ్యాయుడు ఉపాధ్యక్షుడిగా ఉంటాడు. 6 నుంచి 10వ తరగతి వరకు ఒక్కొక్క తరగతి నుండి ఇద్దరు చొప్పున విద్యార్థులు సభ్యులు ఉంటారు. విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఒకరు, స్థానిక పోలీస్ స్టేషన్ నుంచి ఒకరు సభ్యులుగా ఉంటారు. 14 మందితో క్లబ్స్ ఏర్పాటు చేయాలని విద్యాశాఖ ఉన్నత అధికారులు ఉత్తర్వులు జారీ చేయడంతో ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాశాఖ అధికారులు కార్యాచరణను రూపొందించే పనిలో నిమగ్నమయ్యారు. పాఠశాల ఆవరణ, చుట్టుపక్కల ఎక్కడైనా మత్తు పదార్థాలను అమ్ముతే ఈ క్లబ్బులు నియంత్రిస్తాయి. విద్యార్థులు అప్రమత్తంగా ఉండేలా చర్యలు తీసుకుంటారు. రాష్ట్ర ప్రభుత్వము విద్యారంగ అభివృద్ధికి, విద్యార్థుల సంక్షేమానికి ఎన్నో చర్యలు తీసుకుంటుంది. వినూత్న కార్యక్రమాలకు శ్రీకారం చుడుతూ వారి పురోభివృద్ధికి తోడ్పడుతుంది.

# కళ్యాణ లక్ష్మి పేదల పాలిట వరం : ఎమ్మెల్యే వేముల వీరేశం



**చిట్యాల, జులై 22, ప్రభాతవార్త:**

కళ్యాణ లక్ష్మి పథకం పేదల పాలిట వరమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. సోమవారం చిట్యాల మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన 72 మందికి మంజూరైన చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మహిళలకు ఉచిత సౌకర్యం కల్పించినట్లు అయన గుర్తు చేశారు. నియోజకవర్గంలో ఇల్లు లేని పదేలకు ఇండ్లను త్వరలోనే మంజూరు చేయనున్నట్లు ఆయన తెలిపారు. గతంలో తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ప్రారంభించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లతో పాటు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, జిల్లా మంత్రి వెంకట్‌రెడ్డితో కలిసి నియోజకవర్గంలో 6000 ఇల్లు లేనివారికి మంజూరు చేయనున్నట్లు ఆయన తెలిపారు. బ్రాహ్మణ వెల్లంల ప్రాజెక్టు పూర్తి కోసం మొదటి విడతగా రూ.250కోట్లను విడుదల చేసి నీరు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ, మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకట్‌రెడ్డి, వెలిమినేడు సింగిల్ విండో చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, కౌన్సిలర్లు పందిరి గీతారమేష్, కోనేటి కృష్ణ, పాటి మాధవరెడ్డి, కాంగ్రెస్ పార్టీ డిసిసి ప్రధాన కార్యదర్శి పోకల దేవదాస్, ఉపాధ్యక్షులు కందిమల్ల శశిపాల్‌రెడ్డి, జడల చిన్నమల్లయ్య యాదవ్, నాయకులు ఎద్దులపురి కృష్ణ, నర్ర మోహన్‌రెడ్డి, దుబ్బాక అమరేందర్‌రెడ్డి, ఏర్పుల పరమేష్, సిలివేరి శేఖర్, ఇబ్రహీం తదితరులు ఉన్నారు.

# బీసీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి



**నల్లగొండ అర్బన్, జులై 22, ప్రభాతవార్త :**

రాష్ట్ర ప్రభుత్వం బీసీ డిక్లరేషన్ వెంటనే చేపట్టి ఎన్నికల సందర్భంగా బీసీలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని, బిజెపి ఓబిసి మెర్చా ఆధ్వర్యంలో సోమవారం తాసిల్దార్‌కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షుడు పిట్టల శ్రీనివాస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఎన్నికల ముందు నెట్ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కామారెడ్డి నయోజకవర్గంలో పోటీ చేస్తూ ఒక బిసి డిక్లరేషన్‌ను వెంనుకబడిన కులాలలకు ఉపాధి అన్ని రంగాలలో 42% (23% నుండి 42%) వరకు అవకాశాలు కల్పిస్తామని ప్రగల్భాలు పలికి నేటి కీ నెరవేర్చాలేదని విమర్శించారు. అధికారంలోకి వచ్చిన 100 రోజుల లోపల బిసి డిక్లరేషన్ నూటికి నూరు శాతం సంపూర్ణం చేస్తామని అమలు కానీ హామీలను ప్రజలకు మోసపూర్తి వాగ్దానాలతో అధికారంలోకి వచ్చి 7 నెలల పూర్తి కావస్తున్నా డిక్టరేషన్ చేయకుండా బిసి కులస్తులకు ఎలాంటి అవకాశాలు సౌకర్యాలు, అవసరాలు చూపించకుండా నిద్రమత్తులో ఉన్న ఈ ప్రభుత్వాన్ని బిజెపి - ఓబిసి మోర్చ ఎప్పుడు బీసీల పక్షాన పోరాడుతామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా జిల్లా ఇన్చార్జ్ ఆకారపు రమేష్, ప్రధాన కార్యదర్శులు ఏరుకొండ హరి, తీరందాసు కనకయ్య, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వీరెల్లి చంద్రశేఖర్, పోతేపాక సాంబయ్య, దళిత మోర్చ జిల్లా అధ్యక్షుడు పెరిక మునికుమార్, గడ్డం మహేష్, ఓబిసి మోర్చ జిల్లా కార్యదర్శి తిరుమల మహేష్, జిల్లా ఆఫీస్ ఇన్చార్జి ఆవుల కోటి, ఆవుల మధు, ఓబీసీ మోర్చ పట్టణ అధ్యక్షులు పబ్బు నరేందర్ గౌడ్, గుండెబోయిన శేఖర్, ఆరురి శ్రీను, బద్దం సైదులు, మేకల అనిల్, నల్గొండ మండల ప్రధాన కార్యదర్శి చామకూరు మహేష్ గౌడ్, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి : ఎస్ఐ సైదులు



**గరిడేపల్లి,జూలై 22 ప్రభాతవార్త**

నేటి ఆధునిక సమాజంలో టెక్నాలజిలో ఉన్న లొసుగులతో జరుగుతున్న సైబర్ నేరాల పట్ల ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండాలని గరిడేపల్లి ఎస్ఐ ఈట సైదులు కోరారు. మండల కేంద్రంలోని కస్తూర్బా పాఠశాల, కళాశాలలో సోమవారం సైబర్ నేరాలపై జిల్లా ఎస్పి సన్‌ప్రీత్‌సింగ్ ఆదేశాలతో కళాబృందంచే అవగాహన కార్యక్రమాలను నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు సైబర్ నేరాలపై ప్రతి ఒక్కరు అవగాహన పెంచుకోవాల్సిన అవసరం ఉందన్నారు. టెక్నాలజీతో మంచి చెడు రెండు ఉంటాయని వాటిలో మంచిని మాత్రం తీసుకుని బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని కోరారు. విద్యార్థులు ఇంటర్నెట్‌ను సద్వినియోగం చేసుకుని తద్వారా మంచి భవిష్యత్తును పొందాలన్నారు. సైబర్ మోసాలు ఎక్కువయ్యాయని, వాటి పట్ల అందరు జాగ్రత్తగా ఉండాలన్నారు. బ్యాంక్ ఖాతా, ఏటిఎం కార్డు వివరాలు,ఓటిపి వివరాలు ఇతరులకు తెలపవద్దన్నారు. సైబర్ మోసగాళ్లు చూపే ఆశలకు ఆకర్షితులు కావద్దని, మెసెజ్‌లో వచ్చే బ్లూలింక్ అనుసరించి వ్యక్తిగత వివరాలు నమోదుచేయవద్దని తెలిపారు. సైబర్ మోసాలపై 1930 టోల్‌ఫ్రీ నంబర్‌కు పిర్యాదు చేయాలన్నారు. వేధింపులపై 100కు సమాచారం అందించాలని కోరారు. వ్యక్తిగత సమాచారం,బ్యాంకు వివరాలు, ఏటిఎం పిన్ నంబర్లు సోషల్ మీడియాలో బహిర్గతం చేయవద్దన్నారు. వ్యక్తిగత ఫోటోలను డిపిలుగా పెట్టవద్దన్నారు. మొబైల్ యాప్‌లలో వచ్చే అనవసరమైన బ్లూ లింకులను క్లిక్ చేయవద్దని తెలిపారు. యువత చెడు వ్యసనాల బారిన పడవద్దని, డ్రైవింగ్ లైసెన్స్ లేకుండ వాహనాన్ని నడపవద్దన్నారు. ట్రాఫిక్ రూల్స్‌ను అతిక్రమిస్తే కేసులు నమోదు చేస్తారని తెలిపారు. యువత ప్రధానంగా లోన్ యాప్‌లకు దూరంగా ఉండాలన్నారు. సామాజిక మాధ్యమాలకు రక్షణగా బలమైన పాస్వర్డులు పెట్టుకోవలన్నారు. అనంతరం పోలీస్ కళాబృందం సాంస్కృతిక, ఆట,పాటలతో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కళాశాల ఎస్‌వో శైలజ, పోలీస్ సిబ్బంది శ్రీనివాస్, వెంకటేశ్వర్లు, హోంగార్డు సత్తయ్య, కళాబృందం ఇన్‌చార్జ్ ఎల్లయ్య, గోపి, గురులింగం, కృష్ణ,చారి, నాగార్జున, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు రుణమాఫీతో దేశానికే తెలంగాణ రాష్ట్రం ఆదర్శం

ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం

చరిత్రలను తిరగరాసిన సీఎం రేవంత్‌రెడ్డి

మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్

పెద్దఅడిశర్లపల్లి, జూలై 22, ప్రభాతవార్త: ఏకకాలంలో రెండు లక్షల రైతు రుణమాఫీతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దేశానికే ఆదర్శంగా నిలుస్తుందని, ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమన్ని, తెలంగాణ రాష్ట్రంలో రైతును రాజును చేయడమే సీఎం రేవంత్‌రెడ్డి సంకల్పమన్ని దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ అన్నారు, సోమవారం నాడు మండలంలోని అజ్మాపురం గ్రామంలో దాతల సహాయంతో నిర్మించిన గ్రంథాలయంను, పిఏపల్లి మండల కేంద్రంలోని సహకార ప్రాథమిక పరమితి సంఘం ఆధ్వర్యంలో రైతుల కోసం నిర్మించిన ఎరువుల గోదామును ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు నక్కలపెంటతండాలో మహాత్మగాంధి జాతీయ ఉపాధిహామి పథకం నిధుల క్రింద ముంజురైన గ్రామపంచాయతీ భవనంకు భూమిపూజ చేశారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు ప్రతీ ఇంటికి వెళ్లి కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు ప్రజలకు వివరించాలని ఆయన తెలిపారు, ఇచ్చిన మాటను నిలబెటుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేయబోతున్నామని అందుకు 31 వేలకోట్లు రూపాయలు రైతులకు రుణమాఫీ ద్వారా కాంగ్రెస్ ప్రభుత్వం ఖర్చు చేయబోతుందని ఆయన తెలిపారు, ఆగష్టు 15వ తేదిలోగా రైతులకు పూర్తి రుణాలను మాఫీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించారని, అంతకంటే నెల రోజుల ముందే ఇచ్చిన హామిని నిలుబెట్టుకుని ఈ నెల 18న లక్ష రూపాయల వరకు రుణమాఫీ చేసి 7 వేల కోట్లు ఖర్చు చేస్తున్నారని ఆయన అన్నారు, మూడు విడతల్లో రైతు రుణమాఫీ ఆగష్టు 15వ తేది లోపు వరకు పూర్తిగా రైతులకు అందజేయనున్నట్లు ఆయన తెలిపారు, గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనలో రైతులకు రుణమాఫీ చేస్తామని చెప్పి రైతులను మోసం చేసిన ప్రభుత్వమని ఆయన అన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే రైతు రాజ్యం అని, రైతు సంతోషంగా ఉంటేనే రాష్ట్రం సుభిక్షంగా ఉండటంతోపాటు అభివృద్ధి చెందుతుందని అన్నారు, తెలంగాణ రాష్ట్రంలో చరిత్రలను తిరగ రాసిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి ప్రత్యేకమైన దన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌డిసీసీబి చైర్మన్ కుంభం శ్రీనివాస్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ తేర మణిపాల్‌రెడ్డి, డీసీఓ ఆర్.కిరణ్‌కుమార్, సీఈఓ వెంకటేశ్వర్‌రెడ్డి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి గోవర్ధన్‌రెడ్డి, మాజీ ఎంపీపీ తేర సత్యనారాయణరెడ్డి, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ సతీష్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు వీరబోయిన ఎల్లయ్యయాదవ్, మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్, ముచ్చర్ల ఏడుకొండల్‌యాదవ్, అర్వపల్లి నర్సింహ్మ, శ్రీనివాస్ రెడ్డి, సైదులు, మాజీ సర్పంచులు నాగేష్, రవిందర్, యువకులు తదితరులు పాల్గొన్నారు.





# ప్రజావాణిలో మొత్తం 9 ధరఖాస్తులు

మర్రిగూడ, 22జులై, ప్రభాతవార్త: మర్రిగూడ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో ప్రజలనుండి మొత్తం 9 ధరఖాస్తులు వచ్చినట్లు అధికారులు తెలిపారు. ఇందులో రెవెన్యూ శాఖకు సంబంధించి 6, పంచాయతీరాజ్‌శాఖకు 1, విద్యుత్ శాఖకు 1, వ్యవసాయ శాఖకు 1 ధరఖాస్తులు వచ్చినట్లు మర్రిగూడ ఎంపిడివో జిసి మున్నయ్య తెలిపారు.



# విద్యార్థినిలకు మెరుగైన భోజనం అందించాలి..నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు

గిరిజన గురుకులాన్ని తనిఖీ చేసిన ఎమ్మెల్యే బిఎల్ఆర్




మిర్యాలగూడ, జూలై 22 ప్రభాతవార్త దామరచర్ల మండలకేంద్రంలోని తెలంగాణ గిరిజన బాలికల గురుకుల పాఠశాల, కళాశాలను మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్ఆర్) సోమవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే డైనింగ్‌హాల్ సందర్శించి మధ్యాభోజన నాణ్యతను పరిశీలించి విద్యార్థులతో కలిసి తిన్నారు. మెను అమలు చేయాలని ఆదేశించారు. ఈసందర్భంగా తరగతి గదులను సందర్శించి విద్యార్థులతో మాట్లాడి పాఠశాలలో సదుపాయాలు సమస్యల గురించి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పరిసరాల పరిశుభ్రత, పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టిన నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న వన మహోత్సవం విజయవంతం చేయాలని ఆకాంక్షించారు. విద్యార్థులంతా ఒక్కో మొక్కను నాటి విద్యాసంవత్సరం పూర్తయ్యే వరకు దాని సంరక్షణ బాధ్యత తీసుకోవాలన్నారు. విద్యార్థినిలకు మెరుగైన భోజనం అందించాలని, నిర్లక్ష్యం చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట ఎంఇఓ బాలాజీనాయక్‌లున్నారు.

# రైతు బీమా చివరి తేదీ ఆగస్టు 5

మద్దిరాల, జూలై 21 ప్రభాతవార్త: రైతుబీమా చివరి తేదీ ఆగస్టు 5 వరకు ఉన్నది. త్వరగా బీమా చేసుకోవాలని ఏవో సందీప్‌కుమార్ అన్నారు. సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కొత్త పట్టాదారు రైతులకు జూన్ 23 వరకు పట్టా బుక్ వచ్చిన వారికి ఇంత వరకు కూడా రైతు బీమా చేసుకోని రైతులు మాత్రమే రైతు బీమా చేసుకోవాలని అన్నారు. గతంలో బీమా చేసుకొన్న రైతులు బీమాలో మార్పులు చేర్పులు ఆధార్ లేదా నామిని చనిపోతే మార్పుల కొరకు మాత్రం జూలై 30 వరకు మార్పులు చేసుకోగలరని తెలిపారు. రైతు బీమాకు కావాల్సిన పత్రాలు ఆధార్, రైతు పట్టదారు పాస్‌బుక్, నామినీ ఆధార్ కార్డు తీసుకొని రైతు వేదికల్లో ఏఈవోలకు ఇవ్వాలని తెలిపారు. 14 ఆగస్టు 1965 నుండి 14 ఆగస్టు 2006 మధ్యలో పుట్టిన రైతులు మాత్రమే రైతు బీమాకు అర్హులు అన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే విద్యా, వైద్య రంగాలకు అధిక ప్రాధాన్యత : ఎమ్మెల్యే కోమటిరెడ్డి

చౌటుప్పల్‌లోని బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన ఎమ్మెల్యే

భోజన వసతి, నిద్రించే గదులు, బాత్రూమ్స్ నిర్వాహణపై ఎమ్మెల్యే అసంతృప్తి

వసతి గృహాల్లో సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువచ్చిన విద్యార్థినీలు..

ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరిస్తామని హామీ ఇచ్చిన ఎమ్మెల్యే

రూ.60 లక్షలతో స్టాఫ్ క్వార్టర్స్‌కు శంకుస్థాపన





చౌటుప్పల్, జూలై 22 ప్రభాతవార్త మునుగోడు నియోజకవర్గంలోని గురుకులాలను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తానని మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి అన్నారు. సోమవారం చౌటుప్పల్ల బంగారిగడ్డలోని తెలంగాణ బాలికల గురుకుల పాఠశాలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా రూ.60 లక్షలతో నిర్మించనున్న స్టాఫ్ క్వార్టర్స్ నిర్మాణ పనులకు శంఖుస్థాపన చేశారు. వన మహోత్సవంలో పాల్గొని పాఠశాలలో మొక్కలను నాటారు. అనంతరం పాఠశాలలోని విద్యార్థినీల నిద్రించే గదులు, డైనింగ్, బాత్రూమ్స్‌ను ప్రతి బ్లాక్‌ను సందర్శించి స్వయంగా సమస్యలను తెలుసున్నారు. ఈ సందర ంగా హాస్టల్‌లో సరైన మౌళిక సదుపాయాలు లేకపోవడంతో ఎమ్మెల్యే అసంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీల నుంచి వారి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినీలతో ముఖాముఖి నిర్వహించారు. డానింగ్ హాల్ సరిపడలేదని, పాఠశాలలో బాత్రూమ్స్‌లు అశుభ్రంగా ఉండి దుర్వాసన రావడం, కిటికీలకు దోమల తెరలు లేకపోవడం పట్ల ప్రిన్సిపల్ సరోజమ్మను ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో నెలకొన్న సమస్యలను సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. చౌటుప్పల్ నడిబొడ్డున 11 ఎకరాల సువిశాలమైన గురుకుల పాఠశాలకు సరైన వసతులు లేక విద్యార్థినీలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న విషయం ఇక్కడి వస్తేనే అర్థమైందన్నారు. గురుకుల పాఠశాలలోని విద్యార్థినీలను తాను క్షమాపణ కోరుతున్నామన్నారు. చౌటుప్పల్‌లోని బాలికల గురుకుల పాఠశాలలో 600 మంది విద్యార్థినీలు విద్యను అభ్యసిస్తున్నారని, దేశంలోనే మునుగోడుకు ప్రత్యేక ప్రాధాన్యత ఉందని, ఈ పాఠశాలను దత్తతు తీసుకుని వెయ్యి మందికి అవసరమయ్యే వసతులను కల్పిస్తూ రాష్ట్రంలోనే ఆదర్శమైన గురుకుల పాఠశాలగా తీర్చిదిద్దుతామన్నారు. ఇక నుంచి సమాచారం ఇవ్వకుండానే ఆకస్మికంగా తనిఖీ చేసి విద్యార్థినీలతో కలిసి భోజనం చేస్తానని హామీ ఇచ్చారు. తన సొంత నిధులతోనూనా ఆడిటోరియం నిర్మిస్తానని హామీ ఇచ్చారు. గురుకులంలో ఏ సమస్య వచ్చినా వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ప్రిన్సిపల్ సరోజమ్మకు ఆదేశాలు జారీ చేశారు. విద్యార్థులకు ఇచ్చే మెస్ చార్జీల విషయాన్ని సిఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి నాణ్యమైన భోజనం అందించేలా చర్యలు తీసుకుంటానన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వెన్‌రెడ్డి రాజు, కమిషనర్ వెంకటేశ్వర్ నాయక్, వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలంగౌడ్, మాజీ ఎంపిపి తాడూరి వెంకట్‌రెడ్డి, కౌన్సిలర్లు ఎండి.బాబా షరీఫ్, కొయ్యడ సైదులుగౌడ్, బండమీది మల్లేశం, పోలోజు శ్రీధర్‌బాబు, ఉబ్బు వరమ్మ వెంకటయ్య, అంతటి విజయలక్ష్మి బాలరాజు, బొడిగె అరుణ బాలక్రిష్ణగౌడ్, తాడూరి పరమేష్, సందగళ్ల విజయ సతీష్‌గౌడ్, కాంసెట్టి శైలజ భాస్కర్‌గుప్తా, సింగిల్‌విండో వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్యగౌడ్, ఎస్‌ఎంసి చైర్మన్ చింతల సాయిలు, బ్లాక్, మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, బోయ దేవేందర్, సుర్వి నర్సింహగౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గుండు మల్లయ్యగౌడ్, పబ్బు రాజుగౌడ్, బొబ్బిళ్ల మురళి, తిరుపతి రవీందర్, జానీబాబు, ఆవుల ఏసు, బొంగు జంగయ్యగౌడ్, ఎండి.హన్నుబాయి, వహిద్, జాల మల్లేశం, ఊడుగు రమేష్‌గౌడ్ తదితరులున్నారు.





# సంక్షేమ హాస్టల్ విద్యార్థులకు వెంటనే నోట్‌పుస్తకాలు, దుస్తులు అందించాలి

### ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఖమ్మంపాటి శంకర్

*మిర్యాలగూడ, జూలై 22 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఎస్సీ,ఎస్టీ, బిసి సంక్షేమ హాస్టళ్లలో విద్యనభ్యసిస్తున్న నిరుపేద కుటుంబాల విద్యార్థులకుపాఠశాలలు ప్రారంభమై నెల రోజులు గడుస్తునప్పటికీ ఇప్పటి వరకు నోటీపుస్తకాలు, యూనిఫాం, దుప్పట్లు అందించకపోవడంతోవిద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు అకారపు నరేష్, ఖమ్మంపాటి శంకర్‌లు అన్నారు.సోమవారం ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ కమిటి అధ్వర్యంలో అర్డీఓ కార్యాలయం ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగాశంకర్ మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే ఎస్సీ,ఎస్టీ,బిసి సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు యూనిఫాం, దుస్తులు అందించాలన్నారు. తక్షణమేజిల్లా కలెక్టర్ రాష్ట్ర ప్రభుత్వంతో చర్చించి అన్ని సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు నోట్‌పుస్తకాలు, దుస్తులు పంపిణీ చేసే విధంగా కృషి చేయాలన్నారు.ప్రభుత్వం స్పందించకపోతే జిల్లా వ్యాప్తంగా తహశీల్ధార్, అర్డీఓ కార్యాలయాల ఎదుట నిరాహార దీక్షలు చేస్తామన్నారు. మిర్యాలగూడడివిజన్ పరిధిలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, గాంధీపార్క్



ప్రభుత్వ పాఠశాల భవనాలు ఇప్పటి వరకు పూర్తి కాలేదని, వెంటనేపూర్తి చేయాలని, సంక్షేమ హాస్టళ్ల విద్యార్థులకు సొంత భవనాలు నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్ష,కార్యదర్శులు జగన్, కుర్రా సైదానాయక్, న్యూమాన్, దీరావత్ వీరన్న, పుట్ట సంపత్,ప్రసన్న, నాగపుష్ప, మణి, వంశీ, రవి, శ్రీకాంత్, దత్తు, వెంకటేష్, కావ్య, స్పందన, శిరీష, సంధ్య, కోటేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికులకు బిల్లులు ఇప్పించాలని ఎమ్మెల్యేకు వినతి

*మిర్యాలగూడ, జూలై 22 ప్రభాతవార్త*

మధ్యాహ్న భోజన కార్మికులకు పెండింగ్‌లో ఉన్న బిల్లులను వెంటనే విడుదల చేయాలని మధ్యాహ్న భోజన పథకం కార్మికులు సోమవారం ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి(బిఎల్అర్)కు నతిపత్రామన్ని అందజేశారు. ఈ సందర్భంగా మధ్యాహ్న భోజనకార్మికులు మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న గౌరవ వేతనం, గుడ్డు బిల్లులు వెంటనే విడుదల చేయాలని, కార్మికులకు కనీస వేతనం10వేలు ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు. వంట చేసేందుకు అవసరమైన గ్యాస్‌కు సబ్సిడి ఇవ్వాలని, సామాజికభద్రత కల్పించాలని, కార్మికులకు పిఎఫ్ ఈఎస్ఐ ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. జరగబోయే అసెంబ్లీ సమావేశాల్లో మధ్యాహ్న భోజనంపథకం కార్మికుల సమస్యలను ప్రస్తావించి పరిష్కారానికి ప్రభుత్వంపై వత్తిడి తీసుకరావాలన్నారు. ఈ కార్యక్రమంలో



కార్మికుల యూనియన్ నాయకురాలు కరీమున్నీసా, మంగ, సైదమ్మ, పద్మ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడాప్రాంగణం ఆక్రమణదారులపై చర్యలు తీసుకోండి

*త్రిపురారం,22జులై,ప్రభాతవార్త:*



తెలంగాణ ప్రభుత్వం 2020-21లో గ్రామీణ ప్రాంతాల్లో క్రీడలను ప్రోత్సహించడానికి ఏర్పాటు చేసిన తెలంగాణ క్రీడా ప్రాంగనం ఆక్రమణకు గురవుతుందని అల్వాలపాడు తాజా మాజి సర్పంచ్ చెవుల రామయ్య ఆధ్వర్యంలో గ్రామస్తులు ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.ఈ మేరకు సోమవారం ఇన్చార్జ్ ఎంపిడివో విజయకుమారికి వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలోని 271 సర్వే నెంబర్‌లో ఉపాధిహామీ నిధులతో ఏర్పాటు చేసిన క్రీడా ప్రాంగణాన్ని గ్రామానికి చెందిన కొందరు తమదే స్థలం అంటే జెసిబి సహాయంతో హద్దురాళ్లను తీసేసి అన్యాక్రాంతం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు.ప్రభుత్వ ఆస్తులకు రక్షణ కల్పించాలని, అక్రమణలకు పాల్పడినవారిపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని వారు కోరారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఆర్.సైదా,జి.సైదులు,సతీష్,బాసు,తదితరులు ఉన్నారు.

# ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించండి

### డాక్టర్ లింగయ్య

*త్రిపురారం,22జులై,ప్రభాతవార్త:*



కాలుష్యాన్ని అరికట్టి ,పర్యావరణహితం కోరే రైతులు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని కంపసాగర్ ఏడిఆర్ వ్యవసాయ డిప్లమా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ లింగయ్య అన్నారు.సోమవారం మండలంలోని నీలాయిగూడెం గ్రామంలో కంపసాగర్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో ఎరువులు,పురుగుల మందుల పంపిణి డీలర్లతో నిర్వహించిన దేశీ కార్యక్రమంలో క్షేత్రస్థాయి ప్రదర్శన ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా స్థానిక రైతులు కంచి సోమయ్య ,కళ్యాణ చక్రవర్తిల వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించి సీడ్ డ్రిల్ ఆయనతో నాటిన ఎద వరిని పరిశీలించి సాగు పద్ధతులు,ఎరువుల,పురుగుల మందుల వినియోగంపై అడిగి తెలుసుకున్నారు.అదేవిదంగా స్థానిక కృషి విజ్ఞాన కేంద్రం సహకారంతో డ్రోన్ ద్వారా మందుల పిచికారిపై అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో కెవికె శాస్త్రవేత్తలు డాక్టర్ చంద్రవేఖర్,పల్లవి,దేశీ ప్రోగ్రాం ఫెసిటిటేటర్ కృష్ణయ్య,రైతులు,తదితరులు పాల్గొన్నారు.

# బదిలీలను నిలిపివేయడానికి కృషి చేయండి

### -ప్రభుత్వ విఫ్‌కు విన్నవించిన యాదాద్రి దేవస్థాన సిబ్బంది

*యాదగిరిగుట్ట ప్రభాతవార్త:*

యాదాద్రి దేవస్థానం సిబ్బంది సోమవారం ఉదయం ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విఫ్ వారిని వారి నివాసంలో కలిసి ముఖ్యమంత్రితో బదిలీల విషయమే చర్చించి నిలుపుదల చేయవలసిందిగా తెలంగాణ రాష్ట్ర దేవాలయ ఉద్యోగుల జేఏసీ చైర్మన్ రమేష్ బాబు, ఏఈఓలు, పర్యవేక్షకులు, సిబ్బంది కోరారు. అందుకుగాను ఎమ్మెల్యే అసెంబ్లీలో రాష్ట్ర ముఖ్యమంత్రితో మాట్లాడి తగు న్యాయం చేస్తానని చెప్పారు. అందుకుగాను వారికి ఉద్యోగస్తుల తరపున ధన్యవాదములు తెలియజేశారు.






# ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ అశోక్

*మిర్యాలగూడ, జూలై 22 ప్రభాతవార్త*



ప్రభుత్వ నిబంధనలు పాటించని ప్రైవేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని బిసి యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరిఅశోక్ అన్నారు. సోమవారం స్థానిక అర్డీఓ కార్యాలయంలో ఫీజుల దోపిడిని అరికట్టాలని వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగాఅయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో విద్యార్థుల నుండి అధిక మొత్తంలో ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ విద్యాధికారులు ఏ మాత్రంపట్టించుకోవడం లేదని, దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్ర అందోళణకు గురవుతున్నారన్నారు. ఎల్‌కెజి విద్యార్థికి రూ.50వేలు వసూలు చేస్తూవిద్యా వ్యాపారాన్ని కొనసాగిస్తున్నప్పటికీ సంబంధిత అధికారులు యాజమాన్యాలపై చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో నర్సింహ్మా, నరేష్, గంగాధర్, అజయ్, హరి, ఉపేందర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లాకు నీటి తరలింపుపై మంత్రులకు మౌనం ఎందుకు?

### -మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్‌రావు

*మిర్యాలగూడ, జూలై 22 ప్రభాతవార్త*



కృష్ణా పరివాహక ప్రాంతాల్లో పుష్కలంగా వర్షాలు కురుస్తున్నా, శ్రీశైలం జలాయాశానికి భారీగా వరద వస్తున్నప్పటికీనల్లగొండ జిల్లాని వది లేసి ఖమ్మం జిల్లాకు సాగర్ జ లాలను తరలించడం పట్ల జిల్లా మం( తులు మౌనం విడాలని మిం ్యాల గూడ మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస ్కర్‌రావు అన్నారు. సోమవారం స్థాని కంగా అయన విలేకర్లతో మా ట్లాడుత జిల్లాకు ప్రాతినిధ్యం వహించే మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, నల్లమాద ఉత్తమ్‌కుమార్‌రెడ్డిలు పాలేరుకు అక్రమంగా సాగర్ జలాశయాలను తరలిస్తూ నల్లగొండ జిల్లా రైతాంగానికి తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. మన జిల్లా సాగు అవసరాల కొరకు నీటిని విడుదల చేయించుకోలేని దద్దమ్మ మంత్రులు ఇప్పటికి మూడుసార్లు పాలేరు నీటి తరలింపుపై నోరు మెదపడం లేదన్నారు. సాగరాయకట్టు ప్రాంతంలోవరి నార్లు పోసుకున్న రైతులను అదుకునేందుకు మిర్యాలగూడ నియోజకవర్గ ప్రాంత రైతుల ప్రయోజనాలను కాపాడేందుకు వెంటనేసాగర్ నీటిని సాగు అవసరాల కోసం నల్లగొండ జిల్లాకు విడుదల చేయాలన్నారు.

# ఆవోపా స్కాలర్‌షిప్‌లకు దరఖాస్తుల ఆహ్వానం

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 22 ప్రభాతవార్త*

హుజూర్‌నగర్ పట్టణానికి చెందిన ఆర్యవైశ్య పేద విద్యార్థులకు 2024-25 సంవత్సరానికి ఆవోపా (ఆర్యవైశ్య అఫిషియల్స్ అండ్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్) అందించే స్కాలర్‌షిప్‌ల కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆవోపా అధ్యక్ష, కార్యదర్శులు వంగవీటి సతీష్‌కుమార్, పెనుగొండ శ్రీనివాస్‌లు ఒక ప్రకటనలో సోమవారం తెలిపారు. పేద విద్యార్థులకు మెరిట్ ప్రాతిపదికన ప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం కూడా స్కాలర్‌షిప్‌లు అందజేస్తున్నామని తెలిపారు. అర్హులైన అభ్యర్థులు ఈనెల 23 నుంచి ఆగష్ట్ 15 వరకు దరఖాస్తు చేసుకోవాలని వారు కోరారు. దరఖాస్తులు హుజూర్‌నగర్ పట్టణంలోని పొట్టి శ్రీరాములు సెంటర్ వద్ద సాయి సంతోషి ఏజెన్సీలో లభిస్తాయని తెలిపారు.

# ఆడపిల్లల అకృత్యాల నియంత్రణే షీటీం లక్ష్యం

<u>త్రిపురారం,22జూలై,ప్రభాతవార్త:</u>

ఒంటరి మహిళలు ,యువతులు,విద్యార్థినిలు,వివిద రంగాల్లో పని చేస్తున్న మహిళలపై సమాజంలో జరుగుతున్న అకృత్యాలపై అవగాహన కల్పించి వాటిని నియంత్రించడమే షీటీం లక్ష్యమని మిర్యాలగూడ షీటీం ఎస్ఐ కోటేష్ అన్నారు.మండలంలోని కంపసాగర్ ఆదర్శ పాఠశాలలో సోమవారం షీటిం కార్యక్రమాలపై ఏఎస్ఐలు షరీఫ్,నందిపాటి ప్రభాకర్‌లతో కలిసి అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా సమాజంలో ఆడపిల్లలు ఎదుర్కొంటున్న పలు రకాల వేదింపులు,తదితర అకృత్యాలపై ఆపదలో అత్యవసర పరిస్థితుల్లో 100 నెంబర్‌కు డయల్ చేయడంతోపాటు ఉన్నచోటు నుండి తక్షణ సాయం పొందేందుకు వాట్సప్ , ఫేస్‌బుక్,ట్విట్టర్ తదితర సామాజిక మాధ్యమాల ద్వారా సమాచారం అందించి ఆపదనుండి కాపాడుకోవాలని ,వారి వివరాలు గోప్యంగా ఉంచబడటంతోపాటు,తక్షణ



సహాయం అందుతుందన్నారు.రోజురోజుకు ఆడపిల్లలపై జరుగుతున్న ఆగడాల నిరోధనపై ప్రజల్లో అవగాహన కల్పించడంతోపాటు వారిని అప్రమత్తం చేయడం షీటీం లక్ష్యమన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ బూరుగు నిర్మల,ఉపాద్యాయిని,ఉపాద్యాయులు,విద్యార్థినిలు పాల్గొన్నారు.

# విధులపట్ల అలసత్వం వహించరాదు

## ఎంపిడివో విజయకుమారి

<u>త్రిపురారం,22జూలై,ప్రభాతవార్త:</u>

ప్రభుత్వ వైద్య సేవలను విస్తృత పరిచి పేదలకు మెరుగైన నాణ్యమైన వైద్య సేవలను అందించడంలో అలసత్వం వహించవద్దని ఇంచార్జ్ ఎంపిడివో విజయకుమారి అన్నారు.సోమవారం మండల పరిషత్ కార్యాలయంలో వైద్య ఆరోగ్య శాఖపై సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా పరిపాలనాధికారి ఆదేశాల మేరకు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సిబ్బంది సమయపాలన పాటించి విధులు నిర్వహించాలని ఓపి సేవలను పెంచడంతోపాటు సాధారణ ప్రసవాలను పెంచాలన్నారు.అదేవిదంగా ఆరోగ్య ఉప కేంద్రాలలో ఇంటింటికి తిరిగి పరిసరాల పరిశుభ్రత ,పారిశుధ్యంపై అవగాహన కల్పించడంత ోపాటు,చి న్నారులకు,బాలింతలకు,నిర్ణీత సమ యంలోగా వ్యాక్సిన్‌లు అందిం చాలన్నారు. గ్రామాలవారిగా హెల్త్ ప్రొఫైల్ సిద్ధం చేయడంతోపాటు రికార్డులను సక్రమంగా నిర్వహించాలన్నారు.వైద్య ఆరోగ్య శాఖ సిబ్బంది



తమ విధులపట్ల అప్రమత్తతతో వ్యవహరించి పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని,దీర్ఘకాలిక వ్యాధులపట్ల వారికి అవగాహన కల్పించి అవసరమైన మందులను ఉచితంగా అందజేయాలన్నారు.ఈ సమావేశంలో మండల వైద్యాధికారులు డాక్టర్ ఆర్.శంకర్, ప్రియాంక,ఇంచార్జ్ ఎంపివో కోడిరెక్క రాజేందర్, సిహెచ్ఓ తావునాయక్, వైద్య ఆరోగ్య సిబ్బంది,తదితరలు పాల్గొన్నారు.

# రుణమాఫీపై ప్రభుత్వం క్లారిటీ నివ్వాలి

<u>తుర్కపల్లి ప్రభాతవార్త:</u>

రైతు రుణమాఫీపై ప్రభుత్వం క్లారిటీని ఇవ్వాలని, అర్హులందరికీ రుణమాఫీ చేయాలని పిఎసిఎస్ చైర్మన్ సింగిరెడ్డి నరసింహారెడ్డి అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని పీఎసిఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. పిఎసిఎస్‌లో 1051 మంది మొత్తం రైతులు ఉన్నారని, రూ.6,11,62,848 రుణాన్ని తీసుకున్నట్టు తెలిపారు. అందులో రూ.లక్ష రుణమాఫీ తీసుకున్న రైతులు 822 మంది ఉన్నారని, రూ.3,56,05,300లను తీసుకున్నట్లు తెలిపారు. ప్రభుత్వం రుణమాఫీకి పిఎసిఎస్‌లో ఉన్న మొత్తం 1501 మంది లిస్టును పంపించడం జరిగిందని అన్నారు. అందులో 495 మంది రైతులకు రూ.2,09,67,153 రుణ మాఫీ వచ్చిందని అన్నారు. మిగతా 327 మందికి రూ.1,46,38,147 రుణమాఫీ రాలేదని అన్నారు. రైతులు కార్యాలయం చుట్టూ తిరుగుతూ నానా ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. మాకు రుణమాఫీ వస్తుందో రాదోనని అయోమయంలో పడ్డారని



అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా అర్హులైన రైతులందరికీ రుణమాఫీ చేయాలని అన్నారు. రుణమాఫీకి ప్రభుత్వము సరైన గైడ్‌లైన్స్ ఇచ్చి రైతులను అయోమయానికి గురి కాకుండా చూడాలని అన్నారు. రుణమాఫీకి సంబంధించిన సరైన గైడ్ లైన్ విడుదల చేసి బ్యాంకులకు, వ్యవసాయ అధికారులకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ కొండ్ర ముత్యాలు, డైరెక్టర్లు చింతపండు చంద్రమౌళి, దుంబాల రామచంద్రం, కార్యాలయ సీఈవోలు బోరెడ్డి జనార్ధన్ రెడ్డి, నారా రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# రామకృష్ణ సాయి మందిరంలో భక్తి, శ్రద్ధలతో హరే రామ నామ జప యజ్ఞం

<u>రాజాపేట ప్రభాతవార్త:</u>

గీతా జయంతి ఉత్సవాలు జరిపిన ఏకైక మందిరం, కోరిన కోర్కెలు తీర్చే అతి పురాతన మహిమాన్విత శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శివరామకృష్ణ భజన మండలి వారిచే సోమవారం రాత్రి భజన, శతకోటి హరే రామ నామ జప యజ్ఞం కార్యక్రమంలో భాగంగా సామూహిక నామస్మరణ ఉత్సాహంగా సాగింది. సామూహికంగా అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. శ్రీ యతివర భావానంద విశ్వనాథ సద్గురువుల అనుగ్రహంతో శ్రీ పాండురంగాశ్రమము సంకల్పించిన శతకోటి హరే రామ నామ జప యజ్ఞంలో భాగంగా అదరాసుపల్లి శ్రీధర శర్మ పర్యవేక్షణలో రాజాపేట శాఖ అధ్యక్షులు నంగునూరు రాజు ఆధ్వర్యంలో చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ సమక్షంలో భజన జరిగింది. గంటసేపు జరుగగా ఈ కార్యక్రమంలో పిల్లలు, పెద్దలు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. భక్తులకు ఆశీర్వచనం చేశారు. అంతకుముందు ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ప్రతిష్ట మూర్తులకు మంగళహారతి సమర్పించారు. భక్తులకు ఆశీర్వచనం చేసి తీర్థప్రసాదాలను అందజేశారు. రాజాపేటకు చెందిన గౌటే బాలరాజు అరుణ(కూరగాయల షాప్), మేక రమేష్ మమత దంపతులు ప్రసాద వితరణ చేశారు. అర్చకులు అష్టోత్తర పూజలు చేయగా ఆలయ నిర్వాహకులు కృతజ్ఞతలు చెప్పారు.



## సూర్యాపేట వార్త

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి

<u>ఆలేరు ప్రభాతవార్త:</u>



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతూ సోమవారం భారతీయ జనతా పార్టీ ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ముందు ధర్నా చేపట్టారు. తహసిల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం కామారెడ్డిలో బీసీలకు చేసిన వాగ్దానాన్ని వెంబడే అమలు పరచాలని, అలాగే కురుమ గొల్లలకకు రెండో విడత గొర్ల పంపిణీ త్వరితగతిన చేపట్టాలని, విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు ఎగ్గిడి సంపత్, మండల అధ్యక్షులు శ్రీరోజు శ్రీకాంత్, ఓబీసీ మోర్చా యాదాద్రి జిల్లా ప్రధాన కార్యదర్శి కామిటికారి కృష్ణ, ఆలేరు పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్డెమ్మ నరేందర్, ఉపాధ్యక్షుడు మురళి, కార్యదర్శి సుంకరి సృజన, బీజేపీ సీనియర్ నాయకుడు ఎలగందుల సురేష్, మద్దెల వెంకటేశ్, సిద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# తహసిల్దార్‌కు బీజేపీ శ్రేణుల వినతి

<u>యాదగిరిగుట్ట ప్రభాతవార్త:</u>



యాదగిరిగుట్ట పట్టణం ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో ఎమ్మార్వోకి బీసీ డిక్లరేషన్ అమలు చేయాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది. బీసీల పేరు చెప్పి అధికారంలోకి వచ్చిన కాంగ్రెసన పార్టీ ఏరోజు బీసీలను అణగదొక్కే ప్రయత్నం చేస్తుందని ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు మందోజు నరేష్ విమర్శించారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్, ప్రధాన కార్యదర్శి జిల్లా బాను చందర్, బీజేవైఎం ఉప అధ్యక్షులు వాల్మీకి అజయ్, కిసాన్ మోర్చా అధ్యక్షులు దొమ్మాట ప్రభాకర్, సీనియర్ నాయకులు తాళ్ల భాస్కర్ రెడ్డి, రంగా సత్యం, జవహర్, ఆలేటి కర్ణ, సుడుగు రాజిరెడ్డి, గంట నరేష్, దొమ్మాట నరేష్, గోపాల ప్రవీణ్, పగిడిపల్లి రాము, సుధగాని శివ, శివరాత్రి శ్రీశైలం, కాలూరి విజయ్, పోకల రాము, గాదె వంశీ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా దాశరధి జయంతి వేడుకలు

<u>వలిగొండ ప్రభాతవార్త:</u>




మహాకవి దాశరధి జయంతి వేడుకలో భాగంగా వలిగొండ మండల కేంద్రంలోని గాయత్రి ఉన్నత పాఠశాల నందు తెలంగాణ ప్రాంత సుప్రసిద్ధ ప్రముఖ కవి డాక్టర్ దాశరధి కృష్ణమాచార్యులు 99వ జయంతి ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానో పాధ్యాయురాలు అనురాధ మాట్లాడుతూ.. ఆనాడు నిజాం రాజుకు వ్యతిరేక పోరాటంలో పాల్గొని తన పద్యాలు పాటలతో ప్రజలలో చైతన్యం కలిగించి, జైలు శిక్ష అనుభవించిన పోరాట యోధుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యవస్థాపక బృందం ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# రైతు బీమాను రైతులు దరఖాస్తు చేసుకోవాలి

మోటకొండూర్ ప్రభాతవార్త:

రైతులు రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సుజాత అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. 18 నుండి 59 సంవత్సరాలు వయస్సు ఉన్న రైతులు మాత్రమే భీమా నమోదు చేసుకోవాలి అన్నారు. గతంలో భీమా చేసుకున్న రైతులు భీమాలో మార్పులు చేర్పులు లేదా నామిని మార్పుల కోసం చివరి తేదీ జూలై 30, రైతు బీమా దరఖాస్తు చేసుకోవడానికి చివరి తేదీ ఆగస్టు 4, నేటి నుంచి రైతు భీమా దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. 2024-25 సంవత్సరంకుగాను జూన్ 28 వరకు డిజిటల్ సంతకం అయిన పట్టాదారులు మండల రైతులు అందరూ రైతు భీమా దరఖాస్తు చేసుకోవాలని మండల రైతులకు సూచించారు. పట్టాదారు పాస్‌బుక్ వచ్చి ఇప్పటివరకు రైతు బీమా చేసుకోని రైతులందరూ దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. రైతు బీమాకు పట్టాదారు పాస్ బుక్, ఆధార్



కార్డు, నామినీ ఆధార్, అప్లికేషన్ ఫారం డాకుమెంట్స్ అన్ని జిరాక్స్‌ను స్వయంగా దరఖాస్తుదారుడే వ్యవసాయ శాఖ అధికారులకు ఇవ్వాలని అన్నారు. రైతులకు ఏమైనా సందేహాలు ఉంటే మండల వ్యవసాయ అధికారులను సంప్రదించాలని అన్నారు.

# ఇంగ్లీష్ టీచర్‌ను ఏర్పాటు చేయాలని తల్లిదండ్రుల వినతి

మోటకొండూర్ ప్రభాతవార్త:

మోటకొండూర్ మండలంలోని ముత్తిరెడ్డి గూడెం గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో హైస్కూల్ విద్యార్థులకు ఆంగ్లమును బోధించే ఉపాధ్యాయులను నియమించాలని విద్యార్థుల తల్లిదండ్రులు సోమవారం జిల్లా కలెక్టర్‌కు ప్రజావాణి కార్యక్రమంలో వినతిపత్రం అందజేశారు. ఇటీవల జరిగిన ఉపాధ్యాయుల బదిలీల్లో గ్రామానికి ఇంగ్లీష్ టీచర్ వచ్చిన మరుసటిరోజే అనారోగ్య కారణంగా దీర్ఘ కాలిక సెలవుపై వెళ్ళినట్లు, ప్రత్యామ్నాయంగా మరో ఆంగ్ల టీచర్‌ను ఇప్పటి వరకు ఏర్పాటు చేయలేదని వారు పేర్కొన్నారు. జిల్లా కలెక్టర్ చొరవ తీసుకొని జిల్లా విఆద్యాశాఖాధికారికి, పాఠశాలలో ఆంగ్ల టీచర్‌ను ఏర్పాటు చేసేటట్లు ఆదేశాలు ఇవ్వాలని వారు కోరారు. జిల్లా కలెక్టర్‌కు వినతిపత్రం అందజేసిన వారిలో గ్రామానికి చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు నీల పెద్దిరాజు, కొమ్ము



ప్రకాష్, ఏ.కనకయ్య, జి.నర్సింహ్మా, డి.సిద్దిరాములు, వెంకన్న, బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని ధర్నా

## విద్యార్థుల ఫీజు బకాయిలు విడుదల చేయాలని ధర్నా

### -భువనగిరిలో 5వేల మంది పైగా విద్యార్థులతో మహార్యాలీ, రాస్తారోకో

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:

విద్యార్థులకు పెండింగ్‌లో ఉన్న ఏడు వేల కోట్ల స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని సోమవారం విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో వేలాదిమంది విద్యార్థులు భువనగిరి జూనియర్ కాలేజ్ నుంచి ప్రిన్స్ చౌరస్తా వరకు ర్యాలీ, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు మోదీ రామ్ దేవ్ మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వం, 100 రోజుల్లోనే విద్యార్థుల సమస్యలన్నీ పరిష్కరిస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తుందని, రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టే బడ్జెట్‌లో కొఠారి కమిషన్ ఆధారంగా విద్యారంగానికి 20 శాతం నిధులు విడుదల చేసి రాష్ట్రంలో ఖాళీగా ఉన్న 2.50లక్షల ఉద్యోగాలను భర్తీ చేయాలని, ప్రభుత్వం వెంటనే విద్యార్థుల ఫీజు బకాయిలను విడుదల చేస్తూ పెంచిన ఫీజులన్ని ప్రభుత్వమే భరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో బీసీ సంఘం నాయకులు ఎడ్ల మహాలింగం,




మణికంఠ గౌడ్, వట్టెం మధు, నితీష్ కుమార్, నుచు మహేష్, నవీన్, సిద్ధు, ఆకాష్, సతీష్, రమేష్, శ్రీకాంత్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరు ఎమ్మెల్యే బీరర్ల ఐలయ్యను విమర్శించే నైతిక హక్కు గొంగిడి సునీతకు లేదు

మోటకొండూర్ ప్రభాతవార్త:

ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత విమర్శిస్తుందని, బీర్ల ఐలయ్యను అనవసరంగా విమర్శిస్తే కాంగ్రెసన పార్టీ కార్యకర్తలు చూస్తు ఊరుకోరని యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ సహాయ కార్యదర్శి భాస్కరుని రఘునాధరజు, సీనియర్ నాయకులు భూమండ్ల శ్రీనివాస్‌లు అన్నారు. వారు సోమవారం మోటకొండూర్ మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూ.. రెండుసార్లు ఆలేరు ఎమ్మెల్యేగా గొంగిడి సునీతకు ప్రజలు అవకాశం ఇస్తే చేసిన అభివృద్ధి ఏంటో చూపించాలని, నియోజకవర్గంలో చేసిన అభివృద్ధి అందరికీ తెలుసని అన్నారు. కేటీఆర్‌ను ఉద్దేశ్యపూర్వకంగా అనలేదని, సందర్భోచితంగా మాట్లాడిన మాటలకు సునీత అంతగా స్పందించాల్సిన అవసరం లేదని అన్నారు. మాజీ ఎమ్మెల్యే సునీత ప్రెస్ మీట్ చూస్తే ఆలేరులో రాజకీయ ఉనికి కోల్పోయి, ప్రజలు దూరం కొడుతున్నారనే బాధతో మాట్లాడినట్టు కనిపిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు భూమండ్ల అశోక్, మాజీ ఎంపీటీసీ బాల్ద రామకృష్ణ, పాల సొసైటీ అధ్యక్షులు బాల్ద సిద్దులు, ఆలేరు అసెంబ్లీ యూత్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి బుగ్గ మహేష్, గౌడ సంఘం నాయకులు లోడే మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



## యాద్రాద్రి భువనగిరి వార్త

# ఆశాలకు ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయాలి

### -కలెక్టరేట్ ముందు ధర్నా వినతిపత్రం అందజేత

భువనగిరి రూరల్,ప్రభాతవార్త:



ఆశాలకు కనీస వేతనం 18వేలు వేతనం ఇవ్వాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో పెట్టిన హామీలను అమలు చేయాలని సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్(సిఐటియు) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు దాసరి పాండు, కల్లూరి మల్లేశం సోమవారం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఆశాల సమస్యలు పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపులో భాగంగా జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ఆశాలతో ధర్నా నిర్వహించారు. గత సెప్టెంబర్ 25 నుండి అక్టోబర్ 9 వరకు 15 రోజులపాటు ఆశలు సమ్మె చేశారని, ఆ సమ్మె కాలపు వేతనం కూడా నేటికి ఇవ్వలేదని, సమ్మె సందర్భంగా ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం జిల్లా జాయింట్ కలెక్టర్‌కి వినతిపత్రం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి కసగొని లలిత, జిల్లా ఉపాధ్యక్షురాలు రంగ సంతోష, జిల్లా కోశాధికారి పుష్ప, భోనగిరి పిహెచ్‌సి అధ్యక్షురాలు పల్లెపాటి జ్యోతి, నాయకులు జమున, కల్పన, పావని, సుజాత, హైమావతి, ధనమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులకు ప్రాధాన్యత ఇవ్వాలి

### -అదనపు కలెక్టర్ బెన్ షాలోమ్

భువనగిరి ప్రభాతవార్త:



ప్రజావాణి దఖాకస్తులకు అధిక ప్రాధాన్యత నివ్వాలని, ఎలాంటి పెండింగ్ లేకుండా వేగంగా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ పి.బెన్ షాలోమ్ జిల్లా అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో ఆయన ప్రజల నుండి 59 దరఖాస్తులను స్వీకరించారు. ఇందులో 49 రెవెన్యూ శాఖ, జిల్లా పంచాయతీ శాఖ 2, సాంఘిక సంక్షేమ శాఖ 2, జిల్లా గ్రామీణాభివృద్ధి, పశు సంవర్ధక, విద్యా, మున్సిపాలిటీ, రవాణా, ఖనిభూగర్భ శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ప్రజావాణిలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎ.కృష్ణన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ జయశ్రీ, కలెక్టరేటు సూపరింటెండెంట్ పార్థసింహ్మారెడ్డి, జిల్లా అధికారులు ఉన్నారు.

# న్యాయవాద వృత్తి సవాళ్లతో కూడిన వృత్తి

## -సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 22 ప్రభాతవార్త*

నేటి సమాజంలో న్యాయవాద వృత్తి పలు సవాళ్లతో కూడిన వృత్తి అని సీనియర్ సివిల్ జడ్జి జిట్టా శ్యాంకుమార్ అన్నారు. సోమవారం హుజూర్‌నగర్ బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నూతన అడ్వకేట్‌గా అజ్మీరా చందు పరిచయ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ చట్టాలపై, రాజ్యాంగంపై అవగాహన ఉన్న వారికి కేసులలో వాదించేందుకు, విజయావకాశాలు పొందేందుకు అవకాశం ఉందన్నారు. కష్టపడి వృత్తిలో రాణిస్తే మంచి భవిష్యత్ ఉంటుందని అన్నారు. వృత్తిపరంగా పేద వర్గాలకు న్యాయసలహాలు అందించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఏజీపిలు నట్టె సత్యనారాయణ, సురేష్ నాయక్, ఉప్పల గోపాలకృష్ణమూర్తి, న్యాయవాదులు నగేష్ రాథోడ్, జుట్టుకొండ సత్యనారాయణ, చెనగాని



యాదగిరి, రమణారెడ్డి, వట్టికూటి అంజయ్య, శ్రీనివాసరావు, శంకర్, కొట్టు సురేష్ , సుంకర ప్రదీప్తి, ఎం.నాగేశ్వరరావు, సుంకర క్రాంతికుమార్, సంధ్య, నాగార్జున, నాగూర్ బాషా, రాముడు, మహేష్, మోహన్, పసుపులేటి వీరు తదితరులు పాల్గొన్నారు.

# బందోబస్తు మధ్య ఎడమ కాలువ ద్వారా నీటి సరఫరా

**- రాత్రి పగలు విడతల వారీగా విధులు**

**- విధుల్లో రెవిన్యూ, పంచాయితీ కార్యదర్శులు, లస్కర్లు**

**- కార్యదర్శుల విధులతో నిలిచిపోయిన పారిశుద్ధ్య పనులు**

*నేరేడుచర్ల జూలై 22 ప్రభాతవార్త*

కృష్ణానది యాజమాన్య కమిటి ఆదేశం మేరకు నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా తాగునీటి కోసం ఖమ్మం జిల్లా పాలేరుకు ప్రభుత్వ సిబ్బంది బందోబస్తు నడుమ నీటిని సరఫరా చేస్తున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నుండి సాగర్ కుడి కాలువకు 5 టిఎంసిలు, ఎడమ కాలువకు నాలుగున్నర టిఎంసిలు నీటిని విడుదలచేయాలని కెఆర్ఎంబి నిర్ణయించగా నీటి విడుదల చేస్తున్న విషయం విదితమే. నాగార్జునసాగర్ ప్రాజెక్ట్ నుండి పాలేరు వరకు ఆయా తూముల ద్వారా రైతులుసాగు నీటికోసం నీరు తరలించకుండా ప్రతి తూము వద్ద గ్రామ కార్యదర్శులు, లస్కర్లు, రెవిన్యూ సిబ్బంది పహారాతో నీటిని తరలిస్తున్నారు. ఈ మూడు శాఖల సిబ్బంది రెండు విడతలవారీగా విధులు నిర్వహిస్తున్నారు. ఒక్కొక్క సిబ్బంది 12 గంటల చొప్పున రాత్రి పగలు విధులు నిర్వహించే విధంగా ఉన్నతాధికారులు ఏర్పాటు చేశారు. గతంలో కూడా తాగు నీటి అవసరాల కోసం ఇదేవిధంగా పాలేరుకు నీటిని తరలించడం పట్ల ఎడమ కాలువ దిగువ ప్రజలు అసంతృప్తి వ్యక్తం చే స్తున్నారు. ఉన్నతాధికారులు, ప్రజా ప్రతినిధులు గమనించి ఎడమ కాలువ నుండే కాకుండా మేజర్ కాలువల నుండి నీరును తరలించి తాగునీటి



ఎద్దడిని నివారించాలని ప్రజలు కోరుతున్నారు. హుజూర్‌నగర్ శాసనసభ్యులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి నీటి పారుదలశాఖ మంత్రిగా ఉండి కూడా ఈ ప్రాంతానికి తాగునీటి కోసం స్థానిక కాలువల ద్వారా నీరు విడుదల చేయకపోవడం విచారకరం అని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. గ్రామాలలో మౌలిక వసతులు పరిశీలించాల్సిన గ్రామ కార్యదర్శులు ప్రస్తుత వర్షాకాలంలో పారిశుద్ధ్య పనులు చేపట్టకుండా ఎడమ కాలువ తూముల వద్ద విధులు నిర్వహించాల్సి రావడంతో పారిశుద్ధ్య పనులు నిలిచిపోతున్నాయని పలు గ్రామాల ప్రజలు విమర్శిస్తున్నారు. గ్రామాలలో మౌలిక సదుపాయాలను ప్రతినిత్యం పరిశీలించాల్సిన గ్రామ కార్యదర్శులు ఎడమ కాలువ తూముల వద్ద విధులు నిర్వహించాల్సి రావడంతో గ్రామీణ ప్రాంతాల్లో పనులు నిలిచిపోతున్నాయి.

# ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలి

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు చిలుకూరి రమేష్ అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలోని తహసిల్దార్ దేశ నాయక్‌కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి బీసీ డిక్లరేషన్ అమలు చేయకుండా కాలయాపన చేయకుండా ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, బీసీ రిజర్వేషన్‌లను ప్రభుత్వంలోకి వచ్చిన ఆరు నెలలలోపే కుల గణన చేసి కమిషన్ నివేదిక ఆధారంగా బీసీలకు రిజర్వేషన్‌లను పెంచుతామని, స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, ఇచ్చిన హామీను వెంటనే అమలు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి జక్కుల వెంకటేష్ యాదవ్, బీజేవైఎం మండల అధ్యక్షుడు కానుగంటి భాస్కర్, ఎస్టీ మోర్చా అధ్యక్షుడు రాము నాయక్, మండల పార్టీ మాజీ అధ్యక్షుడు కొక్కొండ లక్ష్మీనారాయణ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విఫ్ బీర్ల ఐలయ్యను విమర్శించే స్థాయి మాజీ ఎమ్మెల్యేకు లేదు

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



ప్రభుత్వ విఫ్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యను విమర్శించే నైతిక హక్కు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డికు లేదని మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చాడ భాస్కర్ రెడ్డి అన్నారు. సోమవారం తుర్కపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రెండుసార్లు ఆలేరు ఎమ్మెల్యేగా అవకాశం ఇస్తే, మీరు చేసిన అభివృద్ధి ఏంటో చూపించాలని, బడుగు బలహీన వర్గాలు, గరిబోళ్ల లీడర్, ఆలేరు అన్ని రంగాలలో అభివృద్ధి చేయగల దమ్మున్న లీడర్ బీర్ల ఐలయ్యను విమర్శించడం మీకు తగదన్నారు. మరొకసారి విమర్శించినట్లయితే మీకు తగిన బుద్ధి చెప్పుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలేరు మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ధనవాత్ శంకర్ నాయక్ మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు అసద్, యూత్ నాయకులు బానోత్ వినోద్ నాయక్, వల్లపు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## హుజూర్ నగర్ వార్త

# వెంకట రామాపురంలో ఇంటింటికి మొక్కలు పంపిణీ

*మేళ్లచెరువు జూలై 22 ప్రభాతవార్త*



మండలలంలోని వెంకటరామాపురం గ్రామంలో ఉన్న 190 కుటుంబాలకు సోమవారం వన మహోత్సవం కార్య క్రమాల్లో భాగంగా ఇంటింటికి 6 మొక్కలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామ పంచాయితీ స్పెషల్ ఆఫీసర్ డాక్టర్ ఉషారాణి మాట్లాడుతూ శ్రద్ధగా మొక్కలు నాటి పెంచాలని కోరారు. ఈ కార్యక్రమాల్లో కార్యదర్శి ఆకాశపు పవన్‌కుమార్, నాగరాజు, శంభమ్మ, కోటేశ్వరి, రాంరెడ్డితోపాటు పలువురు పాల్గొన్నారు.

# శ్రీస్వయంభు శివలింగమునకు ఘనంగా రుద్రాభిషేకములు

*మేళ్లచెరువు జూలై 22 ప్రభాతవార్త*

స్థానిక శ్రీఇష్టకామేశ్వరి సమేత శ్రీస్వయంభు శంభులింగేశ్వరస్వామివారి ఆలయంలో వేంచేసియున్న శ్రీస్వయంభు శివలింగమునకు సోమవారం సందర్భంగా మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకములు, బిళ్వ అర్చనలు, హారతులు, అన్నప్రసాద వితరణ, దైవనామ స్మరణ భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, పూజలుఅత్యంత ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాల్లో శాగంరెడ్డి శంభిరెడ్డి, గుజ్జుల కొండారెడ్డి, కొంకపాక శివవిష్ణువర్ధనశర్మ, శివధనుంజయశర్మ, కూన్‌రెడ్డి కొండారెడ్డి, లంకెల నర్సింహారెడ్డి, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# అర్హులైన రజక వృత్తిదారులకు పించన్లు ఇవ్వాలి

*హుజూర్‌నగర్‌టౌన్ జూలై 22 ప్రభాతవార్త*



అర్హులైన రజక వృత్తిదారులకు పింఛన్లు ఇవ్వాలని పట్టణ రజక సంఘం, లాండ్రిషాప్ అసోసియేషన్ నాయకులు కోరారు. సోమవారం స్థానిక ప్రజాభవన్‌లో జరిగిన రజక వృత్తిదారులు, లాండ్రి షాప్ అసోసియేషన్ సభ్యుల సమావేశంలో పలువురు నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రజక వృత్తిదారులను ఆదుకోవాలని కోరారు. ఎంతోమంది రజకులు పేదరికంలో ఉన్నారని, ప్రభుత్వం వారిని ఎస్సీ జాబితాలో చేర్చే విధంగా సహకరించాలని కోరారు. ప్రభుత్వ విద్యా సంస్థల్లో, వసతి గృహాల్లో, ఆస్పత్రుల్లో రజక కులస్తులకే దోభీలుగా అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. రజక వృత్తిదారులకు 250 యూనిట్ల ఉచిత విద్యుత్‌తోపాటు దళితబంధు మాదిరిగా రజక బంధు ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో నాయకులు వడ్లాణపు శ్రీనివాస్, ఇందిరాల పిచ్చయ్య, దుగ్గి నరిసింహ, ఇందిరాల రాము, నర్సమ్మ, అలవాల మధు, వడ్లాణపు నర్సింహ, తిరపయ్య, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

# ఆక్రమణకు గురైన వరద కాలువ

## నీట మునిగిన రైతుల పొలాలు

*నాగారం 22 ప్రభాతవార్త*



నాగారం మండల పరిధిలోని మాచిరెడ్డిపల్లి గ్రామ శివారులో ఊరకుంటకు వరద నీళ్లు వెళ్లే వరద కాలువ ఆక్రమణకు గురవడంతో రోడ్డు ప్రక్కన ఉన్న రైతుల పొలాలు నీట మునిగాయి. రైతులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామ శివారులో మాచిరెడ్డిపల్లి నుండి వర్ధమానుకోటకు వెళ్లే రోడ్డు ప్రక్కన తాడోజు శ్రీకాంత్‌రాజ్ కొనుగోలు చేసిన భూమిలో నుండి ఎన్నో ఏళ్లుగా ఊరకుంటలోకి వరద నీళ్లు వెళ్లడానికి ఉన్న కాలువను ఆక్రమించుకోని మట్టి పోసి పూడ్చి వేయడంతో కుంటలోకి వెళ్లాల్సిన వరద నీరు రోడ్డు వెంట ఉన్న రైతుల పొలాల్లో నిలిచి మరో కుంటను తలపిస్తున్నాయని రైతు ఈదుల రామచంద్రు ఆరోపించారు. పంట పొలాల్లో వరద నీరు నిలిచిపోవడంతో సాగుకు అనుకూలించక రైతులు ఆందోళన చెందుతున్నారు. జీవనాధారం పొందడానికి ఉన్న ఒకే ఒక పొలం నీటిలో మునిగిపోవడంతో రైతులు దిక్కుతోచక బిక్కుబిక్కుమంటు కూర్చున్నారు. ఈ విషయంపై స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఫిర్యాదు చేసిన నాలుగు రోజులు గడిచినప్పటికి అధికారులు పర్యవేక్షించడానికి రావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇకనైనా సంబంధిత అధికారులు స్పందించి వరద నీటిని ఊరకుంటలోకి మళ్లించకపోతే భాధిత రైతులందరు ధర్నాలు, రాస్తారోకోలు నిర్వహిస్తామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఈ సమస్యపై ప్రత్యేక చొరవ చూపి రైతులను ఆదుకోవాలని వారు కోరారు. వరద నీరుతో పొలాలు మునిగిన రైతులు ఈదుల అంబేద్కర్, ఈదుల శ్రీనివాసులు, బుషిపాక చిన్న సోమయ్య, బుషిపాక ఎల్లయ్య, ఈదుల వెంకటేశ్వర్లు, ఈదుల మనమ్మ తదితరులు ఉన్నారు.

## రికార్డు స్థాయిలో మెజారిటీ తెచ్చుకున్న బీర్ల ఐలయ్యను విమర్శించడం సిగ్గుచేటు

### -కాంగ్రెస్ ప్రభుత్వాన్ని, ముఖ్యమంత్రిని, బీర్లని మరోసారి విమర్శిస్తే గ్రామాల్లో తిరగనివ్వం

*రాజాపేట ప్రభాతవార్త:*



50వేల ఓట్ల తేడాతో ఆలేరు ప్రజలు చిత్తుచిత్తుగా ఓడించినప్పటికీ మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత విధానంలో మార్పు రాకపోవడం సబబు కాదని, బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం మెప్పు పొందేందుకు ఆలేరు ఇన్చార్జి కోసం ప్రజల మనిషి అయిన బీర్ల ఐలయ్యను విమర్శించడం, ప్రజా ప్రభుత్వం అయినా రేవంత్ రెడ్డి పాలనను ఆరోపించడం మానుకోవాలని రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నమిల వమేందర్ గౌడ్ హితవు పలికారు. సోమవారం రాజాపేట కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో కిసాన్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బుడిగ పెంటయ్య గౌడ్, యువజన విభాగమ అధ్యక్షులు ఇంజ నరేష్, ఓబీసీ అధ్యక్షులుబొంత సుధాకర్, ఎస్సీ సెల్ నాయకుల శ్రీకాంత్, మండల శాఖ ప్రధాన కార్యదర్శి బొద్దుల నగేష్‌లతో కలిసి ఆయన మాట్లాడారు. ప్రభుత్వ విఫ్, బడుగు బలహీనవర్గాల నేత, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యని విమర్శించే నైతిక హక్కు గొంగిడి సునీతకు లేదని, ఐలయ్య చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక సునిత విమర్శిస్తుందన్నారు. మరొకసారి విమర్శించినట్లయితే నీకు తగిన బుద్ధి చెప్తాం ఖబర్ధార్ అంటూ హెచ్చరించారు. రాజాపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నమిల మహేందర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఐరేని నవీన్ కుమార్, మసిరెడ్డి నరేందర్ రెడ్డి, విఠల్, నాయక్, నమిలా కేదారి గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి సిల్వేరు బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో తహసిల్దార్‌కు వినతి

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండల ఓబీసీ మోర్చా ఆధ్వర్యంలో సీఎం రేవంత్ రెడ్డి కామారెడ్డి బహిరంగ సభలో బీసీ డిక్లరేషన్‌కు సంబంధించిన మాటకు కట్టుబడి బీసీ రిజర్వేషన్ 42 శాతం పెంచాలని, గొల్ల కురుమలకు రెండవ విడత గొర్లు లేదా రూ.2లక్షల వెంటనే ఇవ్వాలని, విద్యార్థులకు మెరిట్ లేకుండా అందరికీ ఫీస్ రియంబర్మెంట్స్ ఇవ్వాలని, బీసీలకు ఇచ్చిన ప్రతి మాటకు కట్టుబడి ఉండాలని, లేదంటే లక్షల మందితో అసెంబ్లీ ముట్టడిస్తాం అని హెచ్చరిస్తూ సోమవారం తహసిల్దార్‌కు బీజేపీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షుడు దాచేపల్లి రాజు, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షుడు కాకల్ల నవీన్, బోగోని నర్సింహులు, నీల శేఖర్, జెట్టా సిద్ధులు, బుడిగే కర్ణకర్, గవ్వల సురేష్‌లు ఉన్నారు.

## తమకు న్యాయం చేయాలని అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేసిన రైతులు

*తుర్కపల్లి ప్రభాతవార్త:*



తుర్కపల్లి మండలంలోని ఇబ్రహీంపురం గ్రామంలో 108, 1009 సర్వే నెంబర్‌లలో ఉన్న భూమిని కబ్జా చేశామంటూ కొందరు రైతులపేరుతో తమను ఇబ్బందులకు గురిచేస్తున్నారని, ఇబ్రహీంపురం రైతులు సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గ్రీవిన్స్ డే సందర్భంగా అడిషనల్ కలెక్టర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. వ్యవసాయం చేసుకుంటూ జీవనం కొనసాగిస్తున్న తమపై, కొందరు కావాలనే వారి స్వంత ప్రయోజనాల కోసం ఇబ్బందులకు గురి చేస్తున్నారని, మాకు న్యాయం చేయాలని వినతిపత్రంలో అడిషనల్ కలెక్టర్‌ను కోరారు. ఫిర్యాదు చేసిన వారిలో రేసోజు కనకరాజు, రేసోజు యాదగిరి, పొలబోయిన యాదగిరి, మెండు వెంకటరెడ్డి, మెండు దయాకర్ రెడ్డి, బోళ్ల ఎల్మారెడ్డి, బోళ్ల మహేందర్ రెడ్డి, బోళ్ల బాల్ రెడ్డి, బయన్నలు ఉన్నారు.

తుంగతుర్తి వార్త

తిరుమలగిరి, మోత్కూర్, శాలిగౌరారం, అడ్డగూడూరు, నాగారం

## శ్రామికుల సంక్షేమానికి కృషి చేయాలని గడ్డం ప్రసాద్‌కు వినతి

*నాగారం 22 ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలో శ్రామికుల సంక్షేమానికి కృషి చేయాలని కోరుతూ సోమవారం తెలంగాణ రాష్ట్ర శాసన సభ అధ్యక్షులు గడ్డం శివప్రసాద్‌ను సూర్యాపేట జిల్లా ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు ఆలకుంట్ల బాలకృష్ణ కలిసి కోరారు. ఈ సందర్భంగా ఆయనను కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మాట్లాడుతూ కార్మికుల సంక్షేమంపై అసెంబ్లీలో ప్రస్తావించాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. కార్మికుల కనీస వేతన చట్టం అమలుపై ప్రత్యేక దృష్టి సారించి కార్మిక శ్రామిక కుటుంబాలను ఆదుకోవాలని కోరారు.

## ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం

### చర్యలు తీసుకోవాలని విహెచ్‌పి డిమాండ్

*రాజాపేట ప్రభాతవార్త:*



రాజాపేట మండల కేంద్రంలోని ప్రపభుత్వ ఆసుపత్రి గేటు వద్ద ప్రభుత్వ స్థలంలో అక్రమ నిర్మాణం చేపడుతున్నారని, వెంటనే తొలగించి చర్యలు తీసుకోవాలని కోరుతూ సోమవారం రాజాపేట పంచాయతీ కార్యదర్శికి లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేశారు. ఆసుపత్రి గేటు సమీపంలోని దర్గాకు వెనుక భాగంలో ప్రభుత్వ స్థలంలో షెడ్యూ నిర్మాణం చేపడుతుండగా గతంలో రెండుసార్లు ఫిర్యాదు చేయగా నిర్మాణ పనులను అడ్డుకొని తొలగించగా తిరిగి మళ్లీ నిర్మాణం చేపట్టారని, వాటిని తొలగించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో విహెచ్‌పి నాయకులు, కార్యకర్తలు పలువురు పాల్గొన్నారు.

## రాజాపేట ఎంపీఓగా కిషన్

*రాజాపేట ప్రభాతవార్త:*

రాజాపేట ఎంపీఓగా మోటకొండూరు నుండి బదిలీపై కిషన్ నియమితులయ్యారు. ఇప్పటిరకు చక్కటి విధులు నిర్వర్తించిన ఓంపీఓ దినకర్ భువనగిరి మండల పరిషత్ కార్యాలయానికి బదిలీపై వెళ్లారు. ఈ సందర్భంగా ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు, రాజాపేట మండల జర్నలిస్టు ఫోరం అధ్యక్షులు ఉప్పల రమేష్, పలువురు నాయకులు ఎంపీఓ దినకర్ సేవలను కొనియాడుతూ సత్కారం చేశారు. ఎంపీవో దినకర్ సేవలు ఆదర్శం అన్నారు. బదిలీపై ఆలేరుకు వెళుతున్న సూపరిండెంట్ హరితదేవి కూడా సత్కారం చేశారు.

## ఉచిత వైద్యశిభిరం

*నడిగూడెం,జూలై22, ప్రభాతవార్త :*

మండలంలోని కాగితరామచంద్రపురం గ్రామంలో నేడు ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వహకులు తెలిపారు. స్వయం కృషి, ది రైట్ వే ఆఫ్ గ్లోబల్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో నార్కెట్‌పల్లి కామినేని వారి సౌజన్యంతో ఉచిత వైద్యశిభిరాన్ని నిర్వహించి ఉచితంగా మందులను అందజేయనున్నట్లు తెలిపారు. అన్ని రకాల శస్త్ర చికిత్సలు చేయనున్నట్లు పేర్కొన్నారు. గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించే ఉచిత వైద్యశిభిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని నిర్వహకులు కోరారు.

## ఫోటోగ్రాఫర్లు ఫోటో టెక్నిను వినియోగించుకోవాలి

**తిరుమలగిరి ప్రభాతవార్త:**

హైదరాబాదులోని ఎల్బీనగర్‌లో ఈనెల 26,27,28 తేదీలలో జరగనున్న ఫోటో టెక్‌ను సూర్యాపేట జిల్లా ఫోటోగ్రాఫర్లు వినియోగించుకోవాలని సూర్యాపేట జిల్లా ఫోటో యూనియన్ అధ్యక్షులు కూకుట్ల లాలు అన్నారు. సోమవారం తిరుమలగిరి మండల కేంద్రంలో ఫోటో టెక్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఫోటో యుగంలో నూతన టెక్నాలజీ వస్తున్న తరుణంలో ఫోటోగ్రఫీకి అనుగుణంగా కెమెరాలు మారుతున్న సందర్భంగా ఈ ఫోటో టెక్ నిర్వహిస్తున్నారని, ఈ యొక్క అవకాశాన్ని తిరుమలగిరి మండల ఫోటోగ్రాఫర్లు సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. నూతన ఆధ్యాత్మిక పరికరాలతో ఈనెల 26, 27, 28 తేదీలలో నిర్వహిస్తున్న ఈ ఫోటో టెక్‌ను ప్రపతి ఒక్క ఫోటో గ్రాఫర్ వినియోగించుకుని నూతన విధానంతో ఫోటోలు తీయాలని ఆయన



సూచించారు. ఈ కార్యక్రమంలో ఫోటో రాష్ట్ర ఉపాధ్యక్షులు వంగూరి యాదగిరి, సూర్యాపేట జిల్లా కోవాధికారి లాలు తిరుమలగిరి, అధ్యక్షులు వేణు, జిల్లా కార్యవర్గ సభ్యులు అశోక్ నాయక్, సురుగురు శ్రీనివాస్, సుధీర్, భాస్కర్, గంగాధర్, పులిమామిడి మల్లేష్, పొదిల శ్రీరాములు, రమేష్, సురేష్, తిరుమలగిరి మండలం ఫోటోగ్రాఫర్లు యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు భీమాకు దరఖాస్తుల స్వీకరణ


**తిరుమలగిరి ప్రభాతవార్త:**



వ్యవసాయ శాఖ 7వ విడత రైతు భీమ పథకానికి దరఖాస్తులు స్వీకరిస్తున్నమని ఏ.వెంకటేశ్వర్లు తెలిపారు. సోమవారం వ్యవసాయ కార్యాలయంలో రైతుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొత్తగా పట్టాదారు పాసుపుస్తకం వచ్చిన రైతులు, పట్టా పుస్తకం వచ్చి ఇంతకుముందు దరఖాస్తు చేసుకొన్న రైతులు కూడా భీమా పథకానికి దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తులను ఈనెల 30 వరకు తీసుకుంటామని, రైతులు పట్టాదారు పాసు పుస్తకము లేదా ధరణిలో డిజిటల్ సంతకం అయిన రైతులు మాత్రమే రైతు బీమాకి అర్హులని అన్నారు. ఈ అవకాశాన్ని రైతులు వినియోగించుకోవాలని కోరారు.

## తహసిల్దార్ కార్యాలయంలో వినతిపత్రం ఇస్తున్న బీజేపీ నాయకులు

**తిరుమలగిరి ప్రభాతవార్త:**



తిరుమలగిరి మండల తహసిల్దార్ కార్యాలయంలో తహసిల్దార్‌కు బీజేపీ ఓబీసీ మోర్చా పిలుపు మేరకు ఓబీసీ కులగణన, బీసీలకు రిజర్వేషన్లు పెంచాలని రాష్ట్ర బీజేపీ కార్యవర్గ సభ్యులు, తుంగతుర్తి ఇంచార్జ్ కడియం రామచంద్రయ్య వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వము బీసీ కులగణన వెంటనే చేయాలని, రిజర్వేషన్లు పెంచాలని, పెంచిన తర్వాతనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధ్యక్షులు హనుమంతు, యాకవ రెడ్డి, ఇమ్మడి వెంకటేశ్వర్లు, మూల వెంకన్న, వంగూరి అంజయ్య, పాక మహేషంన, కోండా సోమయ్య తదితర నాయకులు పాల్గొన్నారు.

## నీటినిల్వతో ఇబ్బందిపడుతున్న కాలనీవాసులు

**చిల్పూరు, జూలై 22 ప్రభాతవార్త :**

చిల్పూరు మండలంలోని శ్రీపతిపల్లి గ్రామంలోని 10వ వార్డులో నడీరోడ్డుపై నీరు నిల్వ ఉండడంతో రాకపోకలకు ఇబ్బందులు తలెత్తు తున్నాయని, స్కూల్ పిల్లలు, పెద్దలకు చాలా ఇబ్బంది కి గురవుతున్నామని కాలనీ వాసులు వ్యక్తంచేస్తున్నారు. కాగా, వర్షాకాలం కావడంతో నీటినిల్వ వల్ల దోమలు, ఈగలు వ్యాప్తించడమే కాకుండా దుర్గంధం వెదజల్లుతుందని కాలనీ వాసులు మాలోతు స్వామి, శ్రీరాములు, జులమ్మ, దశ, కిషన్ తదితరులు ఆందోళన వ్యక్తంచేస్తున్నారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు రోడ్డుపై నీటిని నిల్వకుండా చేయాలని కాలనీ వాసులు కోరుతున్నారు.

## నాల్గవ డివిజన్‌ను పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని

**ప్రభాతవార్త- బాలసముద్రం:**



భారీ వర్షాల నేపథ్యంలో వరంగల్ పశ్చిమ శాసన సభ్యులు నాయిని రాజేందర్‌రెడ్డి సోమవారం నాలుగవ డివిజన్ అక్షరకాలనీ, లోటస్ కాలనీ, జ్యోతిబస్సునగర్‌లో ఎమ్మెల్యే నాయిని రాజేందర్‌రెడ్డి సిబ్బందితో కలిసి విస్తృతంగా పర్యటించారు. స్థానికంగా అభివృద్ధి కావలసిన పనులు, పేరుకుపోయినటువంటి చెత్తాచెదారం పట్ల తీవ్రంగా అసహనం వ్యక్తం చేశారు. విద్యుత్ దీపాలు వెలగడం లేదని తెలియేయడంతో వెంటనే సంబంధిత అధికారికి ఫోన్ ద్వారా జరిగిన విషయాన్ని విన్నవించి త్వరగా పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేశారు. లోటస్ కాలనీ అక్షయకాలనీలకు వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే పూర్తి స్థాయిలో అంతర్గత రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని ఎమ్మెల్యే కాలనీవాసులకు తెలిపారు. టాటా రూమ్ నుంచి జ్యోతిబసు కాలనీ మీదుగా ఉన్నటువంటి డ్రైనేజీ వ్యవస్థా అస్తవ్యస్తంగా ఉన్న తరుణంలో తక్షణమే మున్సిపల్ అదికారులు క్షేత్ర స్థాయిలో పరిశీలించి నివారణ చర్యలు యుద్ధ ప్రతిపాదికన చేయాలని ఆదేశించారు. వర్షాల కారణంగా నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో దోమల బెడద కుండా నివారణ చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. జ్యోతిబసు కాలనీ అంతర్గత రోడ్డు నిర్మాణం కోసం 15లక్షల ఎస్‌డీఎఫ్ నిదులను మంజూరు చేశారు. పెద్దమ్మగడ్డ పరిసర ప్రాంతాల్లో నగర మేయర్‌తో కలిసి వర్షాల ద్వారా వచ్చే వరద ఉధృతిని పరిశీలించారు. పెద్దమ్మగడ్డ పాలం ఉన్నటువంటి ప్రాథమిక ఉన్నత పాఠశాల ప్రాంగణ మరమ్మత్తు కోసం తక్షణమే 15లక్షల నిధులను మంజూరు చేశారు.

## ప్రజల సమస్యలపై దృష్టిపెట్టాలి: అదనపు కలెక్టర్ ఎ.వెంకట్‌రెడ్డి



**హన్మకొండజిల్లా బ్యూరో- ప్రభాతవార్త:**

ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని హనుమకొండ జిల్లా అదనపు కలెక్టర్ ఏ.వెంకట్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన హనుమకొండ జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రజావాణి కార్యక్రమాన్ని సోమవార నిర్వహించారు. ప్రజల నుండి వచ్చిన ఫిర్యాదులను జిల్లా అదనపు కలెక్టర్ ఎ.వెంకట్‌రెడ్డి, డీఆర్వో వై.వి.గణేష్ హనుమకొండ ఆర్డీవో వెంకటేష్‌లు స్వీకరించారు. ప్రజలనుండి వచ్చిన వినతులను ఆయా శాఖల అధికారులకు పరిష్కరించాలని వారు సూచించారు.జిల్లాలోని వివిధ ప్రాంతాలకు చెంఇన వివిధ సమస్యలను పరిష్కరించాలని కోరుతూ 142 వినతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

-బీజేపీ మండల అధ్యక్షుడు చిర్ర సాంబమూర్తియాదవ్



**వేములపల్లి, జూలై22, ప్రభాతవార్త :** ప్రధానమంత్రి నరేంద్రమోడీ నాయకత్వంలో కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకుని వెళ్ళి భారతీయ జనతా పార్టీ బలోపేతానికి కృషి చేయాలని వేములపల్లి మండల బీజేపీ అధ్యక్షుడు చిర్ర సాంబమూర్తి యాదవ్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన జరిగిన బీజేపీ మండల కార్యవర్గ సమావేశంలో మాట్లాడారు. తెలంగాణలో కల్లబొల్లి కబుర్లు చెప్పి అదికారంలోకి వచ్చి ఎన్నికల వాగ్ధానాలను అమలు చేయడంలో విఫలమైన కాంగ్రెస్ పార్టీ వైఖరిని ప్రజల్లోకి తీసుకుని వెళ్ళి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని అన్నారు. భారతీయ జనతా పార్టీని బూత్ స్థాయి నుంచి బలోపేతం చేసి రానున్న స్థానిక ఎన్నికలలో విజయం సాదించడమే లక్ష్యంగా ముందుకు పోవాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సాధినేని శ్రీనివాసరావు, దళిత మోర్చా అధికార ప్రతినిధి యడ్ల రమేష్, కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పెదమాం వెంకన్న, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పెదమాం భరత్, శివ, భాగ్యమ్మ, ప్రభాకర్, మహేష్, శ్రీరామోజు రవి, రమేష్‌రెడ్డి, లక్ష్మీ, హరికృష్ణ, తోట మధు తదితరులు పాల్గొన్నారు.

## షరతులు లేకుండా రుణమాఫీ చేయాలి

-పీఏసీఎస్ చైర్మన్ గుదే



**ప్రభాతవార్త, బొమ్మలరామారం :**ఎలాంటి షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని పీఏసీఎస్ చైర్మన్ గుదే బాల నరసింహ అన్నారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ .. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీని షరతులు లేకుండా రుణమాఫీ చేయాలని, ఇలాంటి మెలికలు లేకుండా రైతులందరికి రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. సహకార బ్యాంకులో 835 మంది రైతులకు రూ.3,47,70,000లు, రుణాలు ఉండగా, 229 మంది రైతులకు రూ.1,0900000పైసలు సహకార బ్యాంకులో ప్రభుత్వం జమ చేసిందని అనానరు. 587 మంది రైతులు ఉన్నారని అన్నారు. రైతులు రుణమాఫీపై అయోమయంలో ఉన్నారని, గోల్డ్ లోన్ రుణాలపై కూడా స్పష్టత ఇవ్వాలని అన్నారు. ఎన్నికల హామీ ఇచ్చినట్టుగా 100 శాతం రుణమాఫీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కొండోజు ఆంజనేయులు, మాజీ ఉప సర్పంచ్ జూపల్లి భరత్, డైరెక్టర్ వెంకటేష్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భాజపా ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు మోమోరాండం

**రఘునాథపల్లి, జూలై 22 :** ఓబీసీ మోర్చ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు రఘునాథపల్లి మండల ఓబీసీ మోర్చ ఆధ్వర్యంలో కాంగ్రెస్‌పార్టీ ఎన్నికల ప్రచారంలో చేసిన కామారెడ్డి ఓబీసీ డిక్లరేసన్ ద్వారా బీసీలకు ఇచ్చిన హామీలు డిక్లేర్ చేయాలని మండల బీజేపీ అధ్యక్షులు పుప్పాల వేణు కుమార్ ఆధ్వర్యంలో సోమవారం మండలకేంద్రంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో బీజేపీ మండల బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కావటి ముత్యాలు, జిల్లా అధికార ప్రతినిధి మంద వెంకటేశం, మండల ప్రధాన కార్యదర్శి దైతల రంజిత్, బీజెవైఎం జిల్లా ఉపాధ్యక్షులు గాదె ఉపేందర్, బీజెవైఎం మండల అధ్యక్షులు బొల్లరాజ్‌కుమార్, ద్యావర రాజు, మల్కపురం శ్రీకాంత్, పొన్నాల ఆంజనేయులు, కట్టరాజేష్ పాల్గొన్నారు.

## నిర్దేశించిన లక్ష్యాలను అధిగమించాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతు కే.జెండగే

**భువనగిరి ప్రభాతవార్త:**

వన మహోత్సవం కార్యక్రమంలో మొక్కలు నాటే లక్ష్యాన్ని పూర్తి చేయాలని జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖ సిబ్బందిని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జెండగే ఆదేశించారు. సోమవారం కలెక్టరేటు సమావేశ మందిరంలో గ్రామీణాభివృద్ధి శాఖకు చెందిన అసిస్టెంట్ ప్రోగ్రామ్ ఆఫీసర్లు, టెక్నికల్ అసిస్టెంట్లకు జరిగిన అవగాహన కార్యక్రమానికి ఆయన హాజరై పలు సూచనలు చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 75వ వన మహోత్సవ కార్యక్రమంలో భాగంగా పెద్ద ఎత్తున మొక్కలు నాటాలని ఆదేశించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి శాఖకు కేటాయించిన 11 లక్షల 28 వేల మొక్కలకుగాను ఇప్పటి వరకు 4 లక్షల 77 వేల మొక్కలు నాటడం రిగిందని, వర్షాలు కురుస్తున్నందున సమయం వృధా కాకుండా వెంటనే మిగతా లక్ష్యాన్ని పూర్తి చేయాలని ఆదేశించారు. మండల స్పెషల్ ఆఫీసర్లు, జిల్లా అధికారులు తరచు మొక్కల పెరుగుదల, సంరక్షణపై తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి ఎం.ఎ.కృష్ణన్, అడిషనల్ డీఆర్డీఓ సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మట్టపల్లి శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్య కళ్యాణం



**మఠంపల్లి జూలై 22 ప్రభాతవార్త**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మట్టపల్లి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో శ్రీరాజ్యలక్ష్మి చెంచులక్ష్మి సమేత శ్రీలక్ష్మీనరసింహస్వామి నిత్యకళ్యాణంను అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించి కళ్యాణతంతు కార్యక్రమాన్ని వందలాదిమంది భక్తుల నడుమ అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు కళ్యాణాన్ని తిలకించి పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారిని దర్శించుకొని తరించారు. ఈ కార్యక్రమం లో ఆలయ అనువంశిక ధర్మకర్తలు చెన్నూరు మట్టపల్లిరావు, విజయ్‌కుమార్, కార్యనిర్వహణ అధికారి సిరికొండ నవీన్, అర్చకులు రామాచార్యులు, పద్మనాభాచార్యులు, బదరీనారాయణాచార్యులు, లక్ష్మీనర్సింహమూర్తి, ఆంజనేయాచార్యులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## నిబంధనలను బేఖాతర్ చేస్తున్న అధికారులు

### నీళ్ళలా కరిగిపోతున్న ప్రజాధనం

### విచారణ ఆదేశాలను బేఖాతర్ చేస్తున్న క్షేత్రస్థాయి సిబ్బంది

### ప్రత్యేక విచారణకు సన్నద్ధం అవుతున్న జిల్లా కలెక్టర్



**భువనగిరి, ప్రభాతవార్త :**

సహకార సంఘాల్లో పనిచేసే కొంతమంది అధికారులు నిబంధనలను గాలికి వదిలేస్తున్నారు. ప్రభుత్వం సహకార సంఘాలకు ఆర్థిక పరిపుష్టి కల్పించాలనే మహోన్నత లక్ష్యంతో గత ప్రభుత్వం ధాన్యం కొనుగోళ్ల బాధ్యతలను సహకార కేంద్రాలకు అప్పగించింది. తూకం వేసి ధాన్యాన్ని ఎగుమతి చేసినందుకు గాను ప్రభుత్వం నుంచి సహకార సంఘాలకు రూ.32ల చొప్పున క్వింటాలకు కమిషన్ రూపేన ప్రతి సీజన్‌లో విడుదల చేస్తుంది. కోట్లాది రూపాయలను కమిషన్ రూపకంగా విడుదల చేసే నిధులను జీవో 44 కింద విడుదలైన కమిషన్‌ను 48 గంటల్లో మార్జిన్ ఖాతాలో జమ చేయాలని టెస్కాబ్ నుంచి స్పష్టమైన ఆదేశాలను జారీ చేసినా నేటికి యాదాద్రి భువనగిరి జిల్లాలో కొన్ని సహకార సంఘాలకు విడుదలయ్యే ధాన్యం కొనుగోళ్లను కమిషన్‌ను సేవింగ్ ఖాతాలో జమ చేయడం వెనుక ఉన్న ఆంతర్యం ఏమిటని పలువురు ఆ శాఖ అధికారులే ప్రశ్నిస్తుండడం గమనార్హం. యాదాద్రి భువనగిరి జిల్లా పరిధిలో 21 సహకార సంఘాల కేంద్రాలు ఉండగా వాటి పరిధిలో గత 8 యేండ్లుగా ధాన్యం కొనుగోళ్లను నిర్వహిస్తుండగా .. ఇప్పటి వరకు సుమారుగా రూ.100కోట్ల కమిషన్‌ను సహకార సంఘం విడుదల చేసింది. మార్చి 10, 2023న కమిషన్ రూపకంగా వచ్చే డబ్బులను మార్జిన్ ఖాతాలో నమోదు చేయాలని ప్రత్యేక ఉత్తర్వులు జారీ చేసినా నేటికి సహకార కేంద్రాల్లోని సేవింగ్ ఖాతాలకు లక్షల రూపాయలను జమ చేస్తూ ఆ శాఖ అధికారులు చేతులు దులుపుకుంటున్న వైనంపై జిల్లా కలెక్టర్ ప్రత్యేక దృష్టి సారించినట్లు విశ్వసనీయంగా తెలిసింది. ఇదిలా ఉండగా .. ధాన్యం కొనుగోళ్ళ పేరిట తూకం వేసిన ధాన్యానికి క్వింటాలుకు రూ.32ల చొప్పున ప్రతి సీజన్‌లో లక్షల రూపాయలను కమిషన్ రూపకంగా సహకార సంఘాలకు విడుదల చేస్తుంటే నిబంధనలను విస్మరిస్తూ అడ్డగోలుగా ఖర్చు చేయడమే కాకుండా జిల్లా ఉన్నతాధికారులను విస్మరిస్తున్నారన్న ఆరోపణలు బలంగా వెల్లువెత్తడమే కాకుండా గత నెల 24న వార్త దినపత్రికలో కోట్లు కరిగిపోతున్నా చొరవడిన అధికారుల పర్యవేక్షణ అనే ప్రత్యేక కథనం వెలువడ్డ కథనాలకు స్పందించిన జిల్లా సహాయ అధికారి సమగ్ర విచారణకు ఆదేశిస్తూ స్పష్టమైన ఆదేశాలను జారీ చేసినా నేటికి అటు వైపు దృష్టిసారించకపోవడం పట్ల పలు అనుమానాలు తావిస్తున్నాయి. లక్షల రూపాయలతో పెట్రోల్‌బంకుల నిర్వహణ పేరిట నిబంధనలను విస్మరిస్తూ, సహకార సంఘం మార్గదర్శకాలను తుంగలో తొక్కుతూ ప్రజాధనాన్ని కొన్ని సహకార కేంద్రాలు ఇప్పటికే ఖర్చులు చేసి కాకిలెక్కలు, తప్పుడు రికార్డులు సృష్టించారనే ఆరోపణలు లేకపోలేదు. కాగా .. సహకార సంఘంలో నిధుల కొనుగోళ్ళు, ధాన్యం తూకం వేసి మిల్లులకు ఎగుమతి చేసిన నిమిత్తం వచ్చిన లక్షల రూపాయల కమిషన్‌ను కొన్ని సహకార కేంద్రాలు అడ్వాన్స్‌ల పేరిట అడ్డగోలుగా విత్‌డ్రాలు చేసి జిల్లా ఉన్నతాధికారులను తప్పుదారి పట్టించిన సహకార సంఘాలు జిల్లాలో ఉన్నప్పటికి అటువైపు జిల్లా ఉన్నతాధికారులు దృష్టి సారించకపోతుండడంతో పలు అనుమానాలు తావిస్తున్నాయి. ఇటీవల ధాన్యాన్ని కొనుగోలు చేసి తూకం వేసినందుకు రూ.4,07,90,145లు ప్రభుత్వం విడుదల చేస్తే వాటిని సహకార కేంద్రంలోని మార్జిన్ ఖాతాలకు జమ చేయకుండా నేరుగా సేవింగ్ ఖాతాలో జమ చేసేందుకు లోపాయికారికంగా కొన్ని సహకార కేంద్రాల నిర్వాహకులు చేతులు కలిపారన్న విమర్శలు సైతం ఉన్నాయి. ఇప్పటికైనా పెట్రోల్‌బంకుల నిర్వహణ పేరిట లక్షలు కరుగదీస్తున్నా లక్ష్యం నెరవేరకుండా నిబంధనలను గాలికి వదిలేస్తూ ప్రజాధనాన్ని అడ్డగోలుగా దుర్వినియోగం చేస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నా .. ఈ సహకార కేంద్రాలపై జిల్లా సహకార శాఖ అధికారులు ఏ మేరకు విచారణ జరిపించి కొరడా ఝులిపిస్తారో వేచి చూడాల్సిందే.






## ఆర్ఆర్ఆర్, నల్గొండ బైపాస్ నిర్మాణ పనులను వేగవంతం చేయండి

### మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి విజ్ఞప్తి



**భువనగిరి ప్రభాతవార్త:**

ఆర్ఆర్ఆర్ రోడ్డు నిర్మాణ పనులను వేగవంతం చేయాలని రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జాతీయరహదారుల కేంద్ర కార్యదర్శి అనురాగ్ జైన్‌కు విజ్ఞప్తి చేశారు. సోమవారం ఆయన ఢిల్లీలో కేంద్రమంత్రిని కలిసి నల్గొండ బైపాస్ రోడ్డు నిర్మాణాన్ని త్వరగా చేపట్టేందుకు ఎస్ఎఫ్‌సీ(స్టాండింగ్ ఫైనాన్స్ కమిటీ) మీటింగ్ ఏర్పాటు చేసి త్వరగా టెండర్లు పిలవాలని, రాష్ట్రంలో 16 రాష్ట్ర రహదారులను జాతీయ రహదారులుగా మార్చే ప్రతిపాదనలపై త్వరగా నిర్ణయం తీసుకోవాలని కోరారు. రాష్ట్ర భవిష్యత్తును మార్చే ఆర్ఆర్ఆర్(రీజినల్ రింగ్ రోడ్డు) పనులను వేగవంతం చేయడంతో పాటు, నల్గొండ బైపాస్ నిర్మాణాన్ని త్వరగా చేపట్టాలని, జాతీయ రహదారుల(మోర్త్) శాఖ కార్యదర్శి అనురాగ్ జైన్‌ను రాష్ట్ర రోడ్లు భవనాలు సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి కోరారు. ఈ సమావేశంలో ఆర్ అండ్ బీ స్పెషల్ సెక్రెటరీ దాసరి హరిచందనతో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రైతు భీమా దరఖాస్తుల స్వీకరణ

### మండల వ్యవసాయాధికారి సైదానాయక్

**మద్దులపల్లి, జూలై22, ప్రభాతవార్త :**

నూతనంగా వ్యవసాయ పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందిన రైతులు ఆగష్టు 4 లోగా రైతు వేదిక కార్యాలయంలో రైతు భీమా పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి ధీరావత్ సైదానాయక్ కోరారు. సోమవారం మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయంలో ఆయనరైతుల నుంచి రైతు భీమా దరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ .. జూన్ 2024 లోపు పట్టాదారు పాస్‌పుస్తకాలు పొందే 18 నుంచి 59 వయస్సు ఉన్న రైతులు రైతు భీమా పథకం కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. గతంలో రైతు భీమా పథకం కోసం దరఖాస్తు చేసుకున్న రైతులు తిరిగి దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదన్నారు. రైతు భీమా కోసం దరఖాస్తు చేసుకునే రైతులు తమ ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డు, పట్టాదారు పాసుపుస్తకాలు జిరాక్స్‌లతో పాటు సెల్‌ఫోన్ నెంబర్‌లను తమ క్లస్టర్ పరిధిలోని రైతు వేదికలో సమర్పించాలన్నారు. గతంలో దరఖాస్తు చేసుకున్న రైతులు తప్పులుంటే ఈ నెల 30 లోపు దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం కల్పించిన ఈ అవకాశాన్ని మండల రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.



## కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కుల పంపిణీ

### సూర్యాపేట నియోజకవర్గంలో 258 చెక్కుల పంపిణీ



**ప్రభాతవార్త సూర్యాపేట:**

పేదింటి ఆడబిడ్డలకు కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ గొప్పవరంగా మారిందని మాజీ మంత్రి, సూర్యాపేట శాసనసభ్యులు గుంటకండ్ల జగదీష్ రెడ్డి అన్నారు. సోమవారం సూర్యాపేట నియోజకవర్గనంలో సూర్యాపేట మున్సిపాల్టీ, రూరల్ మండలంలో 166 అలాగే చివ్వెంల మండలంలో 92 కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్ సంబంధించి 258 చెక్కులను జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్, మున్సిపల్ చైర్ పర్సన్ పి.అన్నపూర్ణ, వైస్ చైర్ పర్సన్ కిషోర్‌లతో కలిసి కలెక్టరేటు సమావేశ మందిరంలో లబ్ధిదారులకు ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం ఏదైనా సంక్షేమ పథకాలు అర్హులకు అందాలని, ఆ దిశగా అధికారులు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట ఆర్‌డిఓ వేణు మాధవ్, తహసిల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, అధికారులు, లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.